


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 295 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 12 జూలై 2025 పేజీలు : 12 వెల : 2/-

# జనమే బలం

## బలమైన ఆర్థిక వనరు జనాభానే
## జనాభా నిర్వాహణకు ఉత్తమ పాలసీలు అమలు



- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం
- జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
- ఖర్చులు పెరగడం, ఆదాయం లేకపోవడం పెరుగుదలకు సమస్య
- నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా..
- నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి
- భవిష్యత్తులో మానవ వనరులు కొరత రాకుండా ఉండాలంటే.. రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేట్ పెరగాలి
- ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి**

దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం- - మిగతా2లో




## ఢిల్లీలో భూప్రకంపనలు

- ఈ వారంలో రెండోసారి
- హర్యానాలో 3.7 తీవ్రతతో భూకంపం
- రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
- ఝజ్జర్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తింపు



## వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

- తొలగించేందుకు అమెరికా సిద్ధం
- తొలగింపు జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, 246 మంది దౌత్యవేత్తలు
- లేఆఫ్ నోటీసులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడి





## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం

- భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోంది
- తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలి
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

## జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్ మోడల్

- పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి: సీఎం చంద్రబాబు
- అమరావతిలో కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం
- దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీ సీఎం చంద్రబాబు నేడు కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, - మిగతా2లో

# మాతృ భాష అమ్మ... రాజ భాష హిందీ పెద్దమ్మ

- వ్యాపారానికీ, పాపులారిటీకీ హిందీ కావాలి... నేర్చుకోవడానికి మాత్రం వద్దా?
- రాజకీయాల కోసం మాత్రం హిందీని వ్యతిరేకిస్తాం
- హిందీ మన ఉనికికి బలం
- హిందీని వ్యతిరేకించడం భవిష్యత్ తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే
- హైదరాబాద్ లో జరిగిన రాజ భాషా విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**హైదరాబాద్**

'మనం మాట్లాడే ప్రతి భాష జీవ భాషే.. రాజ భాష మాత్రం హిందీనే. మనం ఇంట్లో మాట్లాడుకునేందుకు మాతృ భాష ఉంటే, ఇంటి సరిహద్దు దాటితే మాట్లాడుకోవడానికి హిందీ అవసరం అవుతుంది. మనమంతా విడిపోవడానికి దారులు వెతుకొంటుంటే.. దేశం మొత్తాన్ని ఏకం చేయడానికి హిందీ దారులు వెతుకుతుంది. అలాంటి భాషను స్వాగతిస్తున్నాను. హిందీ మనది.. హిందీని ప్రేమిద్దాం.. హిందీని ముందుకు తీసుకువెళ్దామ'ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు. మాతృ భాష అమ్మ అయితే రాజ భాష హిందీ పెద్దమ్మ లాంటిదన్నారు. శుక్రవారం హైదరాబాద్, గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో జరిగిన రాజ్య భాషా - మిగతా2లో



## గోదావరికి భారీగా వరద నీరు

- కంట్రోల్ రూం నెంబర్లు ఇవే!
- ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు
- గోదావరికి పెరుగుతున్న వరద ప్రవాహం
- అలర్ట్ జారీ చేసిన ఏపీఎస్‌డీఎంఏ

## గాజాలో భారీగా పెరిగిన నిత్యావసర ధరలు



- ఆహార పదార్థాలు కొనేందుకు బంగారం అమ్మేశాడు!
- ఇజ్రాయెల్ దాడులతో గాజాలో దారుణ పరిస్థితులు
- యుద్ధం కారణంగా పని చేయని ఏటీఎంలు, బ్యాంకులు
- నగదు లేక ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన




## సిద్ధరామయ్యను అవమానిస్తారా?

- రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం
- ఢిల్లీకి వచ్చిన సిద్ధరామయ్యకు దొరకని రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్
- సొంత పార్టీ నేత, సీఎంను అవమానించారని బీజేపీ విమర్శలు
- గాంధీ కుటుంబం కర్ణాటక కాంగ్రెస్ నేతలను గతంలోనూ అవమానించిందని ఆరోపణ

## ఒక్క కూటమి ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించాడా?

- రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం..
- వాళ్లను పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు
- కూటమి సర్కార్ రైతులను పట్టించుకోవడం లేదు
- మామిడి, పొగాకు, మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు




**గుంటూరు**

రైతులను ఏమాత్రం పట్టించుకోని కూటమి ప్రభుత్వం.. వాళ్లను పరామర్శించడా నికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని మండిపడ్డారు. బంగారుపాళ్యం పర్యట న సందర్భంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై శుక్రవారం తాడేపల్లిలోని- మిగతా3లో



## ఒక్క ఆధారం చూపించాలి

- పాకిస్థాన్ దాడిలో భారత్‌కు నష్టం కలిగిందన్న విదేశీ మీడియా ప్రచారంపై స్పందించిన అజిత్ దోవల్
- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం జరిగిందని విదేశీ మీడియా ప్రచారం
- మన సైన్యం, బ్రహ్మోస్ ఉగ్రస్థావరాలను మట్టుబెట్టాయన్న దోవల్

# మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది

- ఏపీ వ్యాప్తంగా నిన్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0
- అందరికీ కృతజ్ఞతలు తెలిపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఇలాంటి కార్యక్రమాలో విద్యార్థుల భవితకు బంగారు బాట వేయొచ్చని వెల్లడి



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) 2.0' కార్యక్రమం విజయవంతం అయిందని చెబుతూ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. సమాజం స్వచ్ఛందంగా అందించిన మద్దతు విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని ఆయన - మిగతా2లో



## జగన్ రోడ్డు మీదకొస్తే తలకాయలు.. మామిడికాయలు పగలాల్సిందే

- లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారు.
- రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం
- ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారు
- బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడుతున్నారు

**అనంతపురం**

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈరోజు (శుక్రవారం) జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడు తూ.. లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం - మిగతా3లో

## ఒక్క ఆధారం చూపించాలి

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ దాడిలో భారత్‌కు నష్టం వాటిల్లిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారంపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్ దాడుల్లో భారత్‌కు నష్టం జరిగిందని ఒక్క ఆధారం చూపించాలని ఆయన సవాల్ విసిరారు. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించినట్లు చెప్పారు. మన సైన్యం పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను మట్టుబెట్టిందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో విదేశీ మీడియా చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లిందని చేస్తున్న ప్రచారం సరికాదని అన్నారు. అదే సమయంలో పాకిస్థాన్, పీవోకేలలో ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మన సైన్యం కచ్చితత్వంతో దాడులు నిర్వహించిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి ఫొటోలు కూడా బయటకు వచ్చాయని తెలిపారు. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా బయటకు రాలేదని, నిజంగానే నష్టం జరిగిందని భావిస్తే ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఆయుధ సంపత్తిని దేశీయంగా రూపొందిస్తోందని అజిత్ దోవల్ తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌లోని పలు వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయని అన్నారు. ఢిల్లీ లక్ష్యంగా పాకిస్థాన్ ప్రయోగించిన ఫతాహ్11 బాలిస్టిక్ క్షిపణులను భారత్ బలగాలు మధ్యలోనే సమర్థవంతంగా పేల్చివేశాయని తెలిపారు.

## ఒక్క కూటమి ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించాడా?

-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం.. వాళ్లను పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని మండిపడ్డారు. శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి సర్కార్ రైతులను పట్టించుకోవడం లేదు. మామిడి, పొగాకు, మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు. రైతులు నిలదీస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా?. దళారులు, మిల్లర్లు రైతులను దోచుకుంటుంటే మంత్రి ఏం చేస్తున్నారు?. మిర్చి రైతుల కోసం కేంద్రంతో ఒక్కసారైన మాట్లాడారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల్ని పరామర్శించారా?. జగన్ వెళ్తుతే మాత్రం అడ్డుకుంటున్నారు.. .. వైస్ జగన్ పరామర్శకు వెళ్తే అడ్డంకులు సృష్టిస్తారా?. పొగాకు రైతులతో మాట్లాడడానికి వెళ్తే రాళ్లతో దాడి చేయిస్తారా?. బంగారుపాళ్యం మార్కెట్‌కు 100 మీటర్ల దూరంలో హెలీప్యాడ్‌కు పర్మిషన్ ఇచ్చారా?. ఎల్లో మీడియాలో వైఎస్ జగన్‌పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారు. కొంతమందికి కూలీ ఇచ్చి జగన్‌ను తిట్టిస్తున్నారు.. మామిడి కొనుగోలు విషయంలో వ్యవసాయ శాఖ మంత్రి, అధికారులు తలో మాట చెబుతున్నారు. ఏది నిజం? అసలు మామిడి కొనుగోళ్లకు సంబంధించిన రూ. 260 కోట్లకు జీవో వచ్చిందా?. రైతులను చంద్రబాబు ప్రభుత్వం దగా చేసింది అని పేర్ని నాని కూటమి సర్కార్‌పై మండిపడ్డారు.

## జగన్ రోడ్డు మీదకొస్తే తలకాయలు..
## మామిడికాయలు పగలాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

నివ్వరు పోయే విధంగా ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు. ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ-మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడికాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరులో మామిడికాయలు కొనొద్దని ఫ్యాక్టరీలకు చెప్పారని.. ట్రాక్టర్‌ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికిపోయారని విమర్శించారు. పెట్టుబడులు పెట్టవద్దని చెప్పారని మండిపడ్డారు. మెయిల్స్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. కాగా.. సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు

## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం

**భువనేశ్వర్:** భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. రాజ్యాం గం నుంచి లౌకికవాదం, సామ్యవా ద స్ఫూర్తిని తొలగించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని మండిపడ్డారు. భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలన్నారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై భాజపా మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హెచ్చరించారు.

## మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది

-మొదటిపేజీ తరువాయి

ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచడం, విద్యార్థుల ప్రగతిని సమీక్షించడం, పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 'మెగా పీటీఎం 2.0' ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించడం జరిగిందని మంత్రి వివరించారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి, వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నారా లోకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపడమే కాకుండా, వారి భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్రను మరింత క్రియాశీలం చేసిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## మాతృ భాష అమ్మ... రాజ భాష హిందీ పెద్దమ్మ

-మొదటిపేజీ తరువాయి

విభాగం స్వర్ణోత్సవ సమ్మేళనంలో విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, రాజ్యసభ వైస్ ఛైర్మన్ శ్రీ హరివంశ్ నారాయణ్ సింగ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగిస్తూ "దేశ ప్రజలందరికీ రాజ భాష స్వర్ణోత్సవ శుభాకాంక్షలు. మన దేశం రకరకాల సంస్కృతులు, సంప్రదాయాల సమ్మేళనం. మనం తాగే నీటి రుచి ప్రతి కిలోమీటర్ కి మారిపోతే, మనం మాట్లాడే భాష మాత్రం ప్రతి అడుగుకీ మారిపోతుంది. ఈశాన్య రాష్ట్రం అయిన అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 50కి మించి భాషలు వాడుకలో ఉన్నాయి. వారంతా కామన్ ల్యాంగ్వేజ్ గా మాత్రం హిందీనే వాడతారు. మన దేశాన్ని బ్రిటీష్ వారు పాలిస్తున్న సమయంలో ఐరోపా ఖండం నుంచి ఎన్నో మిషనరీలు తెలుగు రాష్ట్రాలకి వచ్చాయి. తెలుగు భాషా పితామహులు శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులు గారి వద్ద ఉత్తరాంధ్ర గిరిజన భాష అయిన సవర నేర్చుకుని ఆ భాషలో వారి ధార్మిక గ్రంథాలు అనువదించారు. మన భాషలు నేర్చుకోవాలన్న ఆసక్తి విదేశీయులకి ఉంటుంది. ఉద్యోగాలు, వ్యాపారాల కోసం ఇతర దేశాలకి వెళ్లినప్పుడు అక్కడ భాషలు నేర్చుకుంటున్నాం. మన దేశానికి చెందిన హిందీ భాష నేర్చుకోవడానికి మాత్రం భయపడుతున్నాం. హిందీ నేర్చుకునేందుకు ఎందుకు దాక్కుంటున్నాం? హిందీని ఎందుకు ద్వేషిస్తున్నాం? హిందీ నేర్చుకోమని ఎవరినీ బలవంతం చేయడం లేదు. హిందీ ఎవరైనా తేలికగా అర్థం చేసుకోగలిగే భాష. ఉద్యోగాల్లో లబ్ది కోసం, సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అవడం కోసం హిందీని వాడుకుంటాం. హిందీ ద్వారా లాభం ఉన్నప్పుడు దాన్ని ఏ సంకోచం లేకుండా ఉపయోగిస్తున్నాం. అదే హిందీని చిల్లర రాజకీయాల కోసం వ్యతిరేకిస్తున్నాం.

### పర్షియన్, ఉర్దూ భాషల్ని ఆమోదిస్తున్నాం...
### హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటున్నాం

నాగరికత ముసుగులో ఆంగ్లం మనది అనుకుంటున్నాం. హిందీని మాత్రం మనది అని అనుకోవడం లేదు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతం అయ్యింది. ఒక పంజాబీ అయిన భగత్ సింగ్ భారతదేశానికి పోరాట స్ఫూర్తి అయ్యారు. రాజస్థాన్ లోని మహా రాణా ప్రతాప్ దేశ సరిహద్దులకు రక్షణ అయ్యారు. డాక్టర్ అబ్దుల్ కలాం గారు మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఎదిగారు. మద్రాస్ ప్రెసిడెన్సీ ద్రావిడ ప్రాంతానికి చెందిన పింగళి వెంకయ్య గారు చేసిన మువ్వన్నెల జెండా భారత దేశానికి తిరంగ అయ్యింది. విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం అన్ని భాషలు, మాండలికాల గోడల్ని ఛేదించుకుంటూ వెళ్లిపోతున్నాం. ఇలాంటి సమయంలో హిందీ వ్యతిరేకత రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుంది. హిందీ నేర్చుకోవడం మన ఉనికి కోల్పోవడం కాదు. మన ఉనికికి మరింత బలాన్ని చేకూర్చడం. మరో భాషని అంగీకరించడం ఓడిపోవడం కాదు.. కలసి ప్రయాణం చేయడం. హిందీ రాజ భాషగా ఉండడం సబ్మిషన్ కాదు యాడిషన్. ఆంగ్ల భాష చేర్చుకుని ఐటీ రంగంలో అభివృద్ధి సాధించాం. దేశంలో థర్డ్ హయ్యస్ట్ ల్యాంగ్వేజ్ నేర్చుకోవడం వల్ల ఉపయోగాలే ఉంటాయి. పర్షియన్, ఉర్దూ భాషలను ఆమోదించి హిందీని మా మీద రుద్దుతున్నారు అని మాట్లాడడం అవివేకం. హిందీ సినిమా వ్యాపార ఆదాయంలో 31 శాతం%-% హిందీలోకి అనువాదమైన దక్షిణ భారత భాషా చిత్రాల ద్వారానే వస్తోంది. తద్వారా దక్షిణాది చిత్ర పరిశ్రమకి ఆదాయం కూడా వస్తుంది. వ్యాపారానికి హిందీ కావాలి. నేర్చుకోవడానికి మాత్రం వద్దు అనే ధోరణి తగదు. హిందీ భాష పట్ల నాకున్న గౌరవం, కమిట్మెంట్ చూపేందుకే నేను ఖుషీలో 'ఏ మేరా జహా..' పాట పెట్టాను. మాతృ భాష తెలుగు అయితే రాజ భాష హిందీ అని చెప్పే ప్రయత్నం చేశా" అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన హిందీ భాషావేత్త శ్రీమతి మాణిక్యాంబ గారు, తమిళనాడుకు చెందిన హిందీ భాషావేత్త శ్రీ అనంతకృష్ణన్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో భూప్రకంపనలు

దేశ రాజధాని న్యూఢిల్లీలో శుక్రవారం సాయంత్రం భూకంప ప్రకంపనలు సంభవించాయి. సాయంత్రం ఏడు గంటల సమయంలో హర్యానాలో 3.7 తీవ్రతతో భూకంపం సంభవించడంతో ఢిల్లీలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఝజ్జర్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. రెండు రోజుల వ్యవధిలో హర్యానాలో ఇది రెండో భూకంపం. ఈ భూకంపం దాటికి ఢిల్లీతో పాటు సమీప ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. రాత్రి 7.49 గంటలకు భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. హర్యానాలోని రోహ్తక్, బహదూర్‌గఢ్ జిల్లాల్లో కూడా ప్రకంపనలు సంభవించాయి. నిన్న ఉదయం ఝజ్జర్‌లో 4.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. నిన్న కూడా ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి.

## వందలాది మంది దౌత్యవేత్తలు,
## సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వందల సంఖ్యలో ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ తొలగింపు జాబితాలో 1,107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నారని సమాచారం. సంబంధిత వర్గాల సమాచారం మేరకు, వీరికి లేఆఫ్ నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లు 120 రోజుల పాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత వారిని అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యతలపై దృష్టి సారించామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో పాటు వారి మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాయి. అయితే, ప్రస్తుత మరియు మాజీ దౌత్యవేత్తలు మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ చర్యల వలన విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం బలహీనపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలు అందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై దీని ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్ మోడల్

-మొదటిపేజీ తరువాయి

పన్ను ఎగవేతలను అడ్డుకోవడానికి టెక్నాలజీని వినియోగించుకోవాలని సూచించారు. అందుకోసం డేటా అనలిటిక్స్ సాయం తీసుకోవాలని అన్నారు.

### చంద్రబాబు అధికారులకు చేసిన సూచనలు...

సమర్థవంతమైన పన్ను వసూళ్ల విధానం ద్వారా జాతీయ సంపదను పెంచాలి. ఆ సంపదను ప్రజా సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలి జీఎస్టీ వసూళ్లలో ఏపీ దేశానికే రోల్ మోడల్ లా ఉండాలి జీఎస్టీకి సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా యాక్షన్ ప్లాన్ ఉండాలి జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర, రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలి ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి ఏపీలో ఎక్కడా పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలి జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలి

## గోదావరికి భారీగా వరద నీరు

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద ప్రవాహం పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఎండి ప్రఖర్ జైన్ శుక్రవారం వెల్లడించారు. నదిలో నీటిమట్టం పెరుగుతున్న దృష్ట్యా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 37.2 అడుగులకు చేరుకుందని ప్రఖర్ జైన్ తెలిపారు. అదేవిధంగా, ధవళేశ్వరం వద్ద ప్రస్తుతానికి ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2.9 లక్షల క్యూసెక్కులుగా నమోదైందని పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో, దిగువ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. వరద పరిస్థితుల దృష్ట్యా, ప్రజలు అత్యవసర సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ను సంప్రదించాలని అధికారులు సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, కొన్ని కీలక సూచనలను ఏపీఎస్‌డీఎంఏ జారీ చేసింది. బోట్లు, మోటార్ బోట్లు, స్టీమర్లతో నదిలో ప్రయాణించవద్దని స్పష్టం చేసింది. అలాగే, వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్లడం వంటివి పూర్తిగా నివారించాలని హెచ్చరించింది. స్థానిక అధికారులు, విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని, ప్రజలు వారి సూచనలను తప్పక పాటించాలని ప్రఖర్ జైన్ కోరారు.

## గాజాలో భారీగా పెరిగిన నిత్యావసర ధరలు

ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో గాజాలో పరిస్థితి దారుణంగా తయారైంది. ఆహారం, ఇంధనం, ఔషధాల కొరత తీవ్రంగా ఉందని, ధరలు కూడా భారీగా పెరిగాయని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. యుద్ధం కారణంగా అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు కూడా పని చేయడం లేదు. దీంతో నిత్యావసర వస్తువుల కోసం అక్కడి ప్రజలు అధిక కమీషన్ తీసుకునే దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బంగారాన్ని కూడా విక్రయించి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసిన వారు కూడా ఉన్నారు. గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్‌ను వినియోగిస్తారు. కానీ టెల్ అవివ్ దీనిని నిలిపివేయడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. గాజాలోని సంపన్న వర్గాలు బ్యాంకుల నుండి తమ డబ్బును విడిపించుకొని దేశం వదిలి వెళ్లిపోయారు. ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లో మధ్యవర్తులు షెకెల్స్‌ను డాలర్లలోకి మార్చేందుకు 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారు. కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు.. ఇలా ఏం కొనుగోలు చేయాలన్నా నగదు లేక, ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని షాహిద్ అజ్జూర్ అనే మెడికల్ షాపు యజమాని వాపోయారు. ఆహార పదార్థాల కొనుగోలు కోసం తన వద్ద ఉన్న బంగారాన్ని కూడా విక్రయించానని చెప్పాడు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు అయ్యేదని, ఇప్పుడు అది 12 డాలర్లకు పెరిగిందని మరో స్థానికుడు వాపోయాడు. యుద్ధానికి ముందు కిలో 2 డాలర్లుగా ఉన్న చక్కెర ధర ఇప్పుడు 80 నుండి 100 డాలర్లకు పెరిగిందని చెప్పాడు. పెట్రోల్ లీటర్ ధర 25 డాలర్లుగా ఉందని వాపోయాడు

## సిద్ధరామయ్యను
## అవమానిస్తారా?

సొంత పార్టీకి చెందిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢిల్లీకి వచ్చి అపాయింట్‌మెంట్ కోరితే కలవకుండా అవమానిస్తారా? అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటకలో కొంతకాలంగా అధికార మార్పిడిపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఢిల్లీకి వచ్చారు. రాహుల్ గాంధీని కలవాలని ప్రయత్నించగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. ఈ అంశంపై బీజేపీ స్పందిస్తూ, "మీ పార్టీ నేత, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసేందుకు ఢిల్లీ వరకు వస్తే ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానిస్తారా?" అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని ఆయన ఆరోపించారు. గతంలో వీరేంద్ర పాటిల్‌ను రాజీవ్ గాంధీ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి అవమానించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నప్పటికీ, రాహుల్ గాంధీ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమయ్యారు. అయితే, సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ మాత్రం లభించకపోవడం చర్చనీయాంశంగా మారింది

# జనమే బలం

-మొదటిపేజీ తరువాయి

మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

### ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి

సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమని అన్నారు. 'ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మన బలం మానవ వనరులు

1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11వ తేదీని ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. 'ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది' అని ముఖ్యమంత్రి అన్నారు.

### యువశక్తి తగ్గి...వృద్ధులు పెరుగుతున్నారు

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేట్ ఉండాలి. అప్పుడే జనన మరణాలు సమతుల్యంగా ఉంటాయి' అని సీఎం వివరించారు.

### పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు

పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. 'జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు' అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు.

### అగ్రస్థానంలో భారతీయులే

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మన దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలతో 1995లో టెక్నాలజీ విప్లవం వచ్చిందన్నారు. ఐటీతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. 'అమెరికాలో 43 దేశాలకు చెందిన 125 మంది బిలీనియర్లలో మనవారు 10 మంది ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం మన భారతీయులకే వస్తోంది. 2047 వరకూ జనాభా పరమైన ప్రయోజనం ఉన్నప్పటికీ... సరైన సమయంలో పరిష్కార మార్గాలు అవలంభిస్తే విజేతలుగా నిలుస్తాం. ప్రపంచంలో ఉన్నవారిని కలుపుకుని చూసుకుంటే గ్రోత్‌రేట్‌లో 4వ స్థానంలో ఉన్నాం. మనం తీసుకునే పబ్లిక్ పాలసీలు ఆర్థిక అసమానతలు తొలగించి, మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వగలిగినప్పుడే నిజమైన సుస్థిరత సాధ్యమవుతుంది.' అని అన్నారు.

### ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు

జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్లల్ని కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

### ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, రానురాను అవి కనుమరుగవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. 'గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 12 జూలై 2025




www.viswam voice.com

# ఉదయాన్నే టీ తాగుతున్నారా?

కొంతవరకు, మీరు సరైన సమయంలో, పరిమిత పరిమాణంలో టీ తాగితే.. శరీరానికి ఎటువంటి హాని ఉండదు.. కానీ మీరు ఉదయం ఖాళీ కడుపుతో టీ (ముఖ్యంగా పాలతో చేసిన చాయ్) తాగితే జాగ్రత్తగా ఉండండి. ఖాళీ కడుపుతో టీ తీసుకోవడం వల్ల.. ఇది కడుపులో ఆమ్లాన్ని పెంచుతుంది.. ఆకలిని తగ్గిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీరసం లేదా అలసటగా ఉన్నా.. తలనొప్పిగా ఉన్నా.. ఫ్రెండ్స్ నలుగురు కలిసి మాట్లాకుంటున్నా.. ఆఫీస్‌లో ఉన్నా.. బజారుకెళ్లినా.. ఇంకా బంధువుల ఇంటికి మనం వెళ్లినా.. లేదా చుట్టాలే మన ఇంటికొచ్చినా.. టీ (చాయ్) కచ్చితంగా ఉండాల్సిందే.. మనల్ని రిఫ్రెష్ చేసే టీ.. గురించి మనం ఎంత మట్లాడుకున్నా తక్కువే.. ఇలా.. భారతదేశంలో టీ లేకుండా రోజు ప్రారంభం అసంపూర్ణంగా పరిగణించబడుతుంది. చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక కప్పు టీ తాగడానికి ఇష్టపడతారు. కానీ ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల మీ ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఒకవేళ పరగడుపున టీ తాగితే.. ఏం జరుగుతుంది..? ఇది కడుపులో ఆమ్లాన్ని పెంచుతుందా? అంటే.. అవునని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు..



ఉదయాన్నే టీ తాగే ఈ అలవాటు జీర్ణక్రియ – పేగు ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఉదయం టీ మీ మానసిక స్థితిని రిఫ్రెష్ చేయవచ్చు.. కానీ ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది నెమ్మదిగా మీ జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. కాబట్టి, మీరు టీని ఇష్టపడితే, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా ఆనందించడానికి సరైన సమయంలో– సరైన మార్గంలో త్రాగడం మంచిది. ఢిల్లీలోని ఎయిమ్స్ లోని గ్యాస్ట్రోలజీ విభాగం డాక్టర్ అనన్య గుప్తా ఖాళీ కడుపుతో టీ తాగితే ఏం జరుగుతుందో వివరించారు. మీరు ఉదయాన్నే మేల్కొన్నప్పుడు, మీ కడుపు ఖాళీగా ఉంటుంది.. ఇది ఒక విధంగా మీరు ఉపవాసం ఉన్నట్లు.. ఈ సమయంలో, కడుపులో ఉండే గ్యాస్ట్రిక్ రసం అంటే ఆమ్లం ఇప్పటికే చురుకుగా ఉంటుంది. మీరు ఈ సమయంలో టీ (ముఖ్యంగా పాల టీ) తాగితే, అది కడుపు ఆమ్ల స్వభావాన్ని మరింత పెంచుతుంది. ఇది ఆమ్లత్వం, గుండెల్లో మంట, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కలిగిస్తుంది. టీలో ఉండే కెఫిన్ – టానిన్ కూడా జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. టానిన్ అనేది జీర్ణక్రియను నెమ్మదింపజేసే.. ఆకలిని అణచివేసే సమ్మేళనం. అందువల్ల, ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల కడుపులోని సహజ పొర దెబ్బతింటుంది.. ఇది తరువాత గ్యాస్ట్రిక్ సమస్యల అవకాశాలను పెంచుతుంది.

# మధుమేహానికి అద్భుత ఔషధం?

మధుమేహం నియంత్రణ కు సహజ మార్గాల వైపు మొగ్గు చూపే వారి కోసం నేరేడు గింజల పొడి ఒక పవర్ ఫుల్ ఆయుర్వేద పరిష్కారం. ఇది చక్కెర స్థాయిని సమతుల్యం చేయడమే కాదు.. ప్యాంక్రియాస్ పని తీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ప్రస్తుత రోజుల్లో మధుమేహం ప్రపంచవ్యాప్తంగా లక్షల మందిని ప్రభావితం చేస్తున్న ఒక పెద్ద ఆరోగ్య సమస్య. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర స్థాయిలను సురక్షితంగా నియంత్రించేందుకు ఆయుర్వేద పద్ధతులపై ఆసక్తి బాగా పెరుగుతోంది. అలాంటి సహజమైన పరిష్కారాలలో ఒకటి నేరేడు గింజల పొడి. ఇది మన ఇండియాలో శతాబ్దాలుగా వాడుకలో ఉన్న ఒక సాంప్రదాయ ఔషధ పదార్థం. నేరేడు గింజలలో జాంబోలిన్, జాంబోసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అందుకే ఇది మధుమేహంతో బాధపడేవారికి ఒక సహజమైన మద్దతుగా నిలుస్తోంది. నేరేడు గింజలలో ఉండే జాంబోలిన్ అనే పదార్థం మనం తీసుకున్న ఆహారంలో ఉన్న పిండి పదార్థాలను శరీరం చక్కెరగా మార్చే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని వల్ల భోజనం చేసిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధించవచ్చు. ఇక జాంబోసిన్ ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది శరీరం ఇన్సులిన్‌కు మరింత సున్నితంగా స్పందించేలా చేయడమే కాకుండా.. ప్యాంక్రియాస్ ద్వారా సహజంగా ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. నేరేడు గింజల పొడిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి కాలేయం, కిడ్నీలు వంటి ముఖ్యమైన అవయవాలను రక్షించడంలో తోడ్పడతాయి. మధుమేహం దీర్ఘకాలం ఉన్నవారిలో ఈ అవయవాలపై తరచుగా ఒత్తిడి పడుతుంది. ఇన్సులిన్‌కు శరీరం స్పందించేలా చేయడం.. ఇది గ్లూకోజ్ ను శరీరం కణాలలోకి సరిగ్గా గ్రహించుకునే విధంగా సహాయపడుతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అన్నం లేదా ఇతర కార్బోహైడ్రేట్లు తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నియంత్రించగలదు. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్‌ను తయారు చేసే బీటా కణాలు తిరిగి బాగా పనిచేయడానికి నేరేడు గింజల పొడి సహాయపడగలదని నిపుణులు అంటున్నారు. దీని వల్ల ప్యాంక్రియాస్ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. నేరేడు గింజల పొడిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, వాపును తగ్గించే గుణాలు.. కాలేయం, కిడ్నీలు వంటి ముఖ్యమైన అవయవాలను మధుమేహం వల్ల కలిగే నష్టం నుండి కాపాడటానికి సహాయపడతాయి. మధుమేహ సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం.. దీన్ని క్రమం తప్పకుండా వాడటం వల్ల నరాల బలహీనత, కంటి సమస్యలు, కిడ్నీ సమస్యలు వంటి మధుమేహం వల్ల వచ్చే తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. నేరేడు గింజల పొడిని సాధారణంగా రోజుకు 1 నుంచి 2 టీ స్పూన్లు తీసుకోవడం మంచిది. అయితే మీరు ఇప్పటికే డయాబెటిస్ కు మందులు వాడుతున్నట్లయితే.. తప్పకుండా వైద్యుడిని సంప్రదించి వారి సలహా మేరకు వాడాలి.



ఉదయం లేదా భోజనానికి ముందుగా గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. స్మూతీలు, పెరుగు, లేదా సలాడ్లలో కలిపి కూడా తీసుకోవచ్చు. చేదు రుచి ఇష్టం లేని వారికి క్యాప్సూల్స్ రూపంలో కూడా లభిస్తుంది. భోజనానికి ముందుగా తీసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుంది.

కొన్ని ఆయుర్వేద పద్ధతులు ఖాళీ కడుపుతో తీసుకుంటే జీర్ణ శక్తి మెరుగుపడుతుందని సూచిస్తున్నాయి. నేరేడు గింజల పొడి సాధారణంగా సురక్షితమైనదే అయినప్పటికీ.. కొన్ని పరిస్థితులలో జాగ్రత్తలు అవసరం ఇన్సులిన్ లేదా ఇతర చక్కెర మందులతో కలిపి తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకరంగా తగ్గిపోవచ్చు. కొందరికి ఇది స్వల్ప జీర్ణ సమస్యలు లేదా మలబద్ధకానికి కారణం కావచ్చు. కొందరికి అలెర్జీ కూడా కలగవచ్చు. ఇది డయాబెటిస్ మందుల ప్రభావాన్ని మార్చే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్త అవసరం.గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు.. నేరేడు గింజల పొడిని వాడే ముందు తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.

# కుంకుమ పువ్వు పాలు తాగితే ఎన్ని లాభాలో!



కుంకుమ పువ్వు పాలు తాగటం వల్ల జలుబు దగ్గు సమస్య ఉంటే వేసవిలో కూడా కుంకుమ పాలు తాగవచ్చు. అయితే కుంకుమ పువ్వును ఎప్పుడూ చల్లనిపాలలోనే కలిపి తాగాలి. వేడి పాలలో కలిపి తాగితే ఎసిడిటీ సమస్య రావచ్చు అంటున్నారు. రాత్రి వేళ పాలు జీర్ణమవడం కష్టం. అందుకే ఉదయం వేళ తాగితే మంచిది. మీ శరీర స్వభావాన్ని బట్టి ఎప్పుడు తాగాలా నిర్ణయించుకోవచ్చు. కుంకుమ పువ్వు చాలా ఖరీదైంది. ఇది రుచిలోనే కాకుండా ఆరోగ్యపరంగా కూడా అద్భుతమైన ప్రయోజనాలు కలిగి ఉంటుంది. కుంకుమ పువ్వులో కేలరీలతో పాటు ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్ సి, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగితే చాలా మంచిదని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కుంకుమ పువ్వు పాలతో శరీరానికి అంతర్గతంగా బలం చేకూరుతుందని చెబుతారు. కుంకుమ పువ్వు చర్మ సంరక్షణకు చాలా మంచిదని అంటున్నారు. కుంకుమ పువ్వు పాలు తాగటం వల్ల జలుబు దగ్గు సమస్య ఉంటే వేసవిలో కూడా కుంకుమ పాలు తాగవచ్చు. అయితే కుంకుమ పువ్వును ఎప్పుడూ చల్లనిపాలలోనే కలిపి తాగాలి. వేడి పాలలో కలిపి తాగితే ఎసిడిటీ సమస్య రావచ్చు అంటున్నారు. రాత్రి వేళ పాలు జీర్ణమవడం కష్టం. అందుకే ఉదయం వేళ తాగితే మంచిది. మీ శరీర స్వభావాన్ని బట్టి ఎప్పుడు తాగాలా నిర్ణయించుకోవచ్చు. చల్లని పాలలో కుంకుమ పువ్వు కలిపి తాగితే చర్మంపై నిగారింపు వస్తుంది. మెదడుకు కూడా చాలా మంచిది. తరచూ ఇలా కుంకుమ పువ్వు పాలు తీసుకోవటం వల్ల శరీరానికి చలువచేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం వేడి పాలలో కుంకుమ పూలు కలిపి తాగితే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అంటే వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి కాస్త గోరువెచ్చగా, లేదంటే చల్లటి పాలలో కుంకుమ పువ్వు కలిపి తీసుకోవాలని

# స్వీట్ కార్న్ తినటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

స్వీట్ కార్న్...స్వీట్ కార్న్ అనేది రుచికరమైన పోషకమైన మంచి స్నాక్ఐటమ్. కేవలం చిరుతిండి మాత్రమే కాదు దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. స్వీట్‌కార్న్ వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీనిలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. స్వీట్‌కార్న్‌లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. స్వీట్ కార్న్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. స్వీట్ కార్న్ లో బీటా కెరోటిన్, క్సాన్ థిన్స్, లూటైన్ వంటి యాంటీ యాక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. కంటి చూపును మెరుగుపరుస్తుంది. దీనిలో ఉండే విటమిన్ సి శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది. జీర్ణ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. స్వీట్ కార్న్ తినటం వల్ల మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మొక్కజొన్నలో కరిగే ఫైబర్ కూడా ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. స్వీట్ కార్న్ లో ఫైటో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. స్వీట్ కార్న్ యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కార్న్ లో ఉండే విటమిన్ బి12 అనీమియా తగ్గిస్తుంది. ఇది గర్భిణీలకు చాలా అవసరమైనది. అంతేకాదు.. కార్న్‌లోని యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ఇది క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. స్వీట్‌కార్న్‌లో లుటీన్, జియాక్సంతిన్ వంటి మూలకాలు మంచి మొత్తంలో ఉంటాయి. ఈ రెండు కెరోటినాయిడ్లు కళ్ళకు ముఖ్యమైనవి. రక్తంలో చక్కర స్థాయి అదుపులో ఉంచడానికి స్వీట్‌కార్న్ మంచిది. స్వీట్‌కార్న్ తినటం వల్ల ఇది డయాబెటిస్, ప్రీడయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. స్వీట్‌కార్న్‌లో ఉండే ఫినాలిక్ కాంపౌండ్ ఫెరూలిక్ యాసిడ్, బ్రెస్ట్ క్యాన్సర్ కు కారణమయ్యే ట్యూమర్స్ ను తగ్గించి బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ ను తగ్గిస్తుంది.





## సంపాదకీయం

# ప్రణాళికలుంటే జనాభా కూడా వరమే!

జనాభా అంశంపై ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. కొన్ని దేశాలు ఇప్పటికీ అధిక జనాభాతో బాధపడుతున్నట్లు భావించి నియంత్రణ చర్యలు పాటిస్తుండగా.. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదల కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణ కోసం కఠిన చట్టాలు అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు సడలింపులు ఇస్తున్నాయి. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుని, చక్కని ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే అది దేశానికి శాపంగా కాకుండా వరంగా మారే అవకాశాలే ఎక్కువని పలు దేశాలు ఇప్పటికే నిరూపించాయి.అలా చూస్తే అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ దేశం సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచ జనాభా 820 కోట్లకు పైనే. 2080 నాటికి ఇది 1030 కోట్లకు చేరవచ్చని అంచనా. జనాభా పెరుగుదల సమ స్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ సందర్భాలపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది, కానీ సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించ వచ్చు. జనాభాను అంకెల పరంగానే కాకుండా జనసాంద్రత పరంగా పరిశీలిస్తే కూడా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో ఎలా అభివృద్ధిపథంలో నడిచాయో తెలుస్తున్నది. జనాభాలో మొన్నటి వరకు ఫస్ట్ ప్లేస్‌లో ఉండి ఇప్పుడు రెండో స్థానంలో ఉన్న చైనా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. చైనా జనాభా ప్రస్తుతం 142 కోట్లు. అయితే జనసాంద్రత పరంగా ఈ దేశం ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటర్ కు 153 మంది నివసిస్తున్నారు. అయితే 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని కఠినంగా అమలు చేసింది. దీని ద్వారా సుమారు 40 కోట్ల జనాభాను నియంత్రించగలిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చిన ఆ దేశం జనాభా వన రులను సమర్థవంతంగా ఉపయోగించింది. ఫలితంగా ఇప్పుడు చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారింది. వృద్ధ జనాభా ఎక్కువ కావడం, లింగ నిష్పత్తిలో తేడాలు రావడంతో ఆ దేశం వెంటనే అప్రమత్తమైంది. 2015లో టూ చైల్డ్ పాలసీ, 2021లో మూడు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది. భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించాయి. అయితే ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే దేశంలో యువ జనాభా 65శాతం (35 ఏళ్లలోపు) ఉంది. ఈ అంశం సరైన ప్రణాళికతో ఆర్థికవృద్ధికి దోహద పడగలదు. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి. ఎక్స్ పోర్ట్–ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణ–నగర అసమానతలను తగ్గించవచ్చు.సమర్థవంతమైన ప్రణాళికల ద్వారా, జనాభా సమస్యల సవాళ్ల నుండి అధిగమించవచ్చు.

# ప్లాస్టిక్ నుండి ప్రకృతి పరిరక్షణ వైపు పయనం




ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేయడంలో ముఖ్యమైన తేదీ జూలై 12. ఈ రోజును ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఉన్న సందేశం స్పష్టమైనది ం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, పర్యావరణాన్ని కాపాడాలి. ఈ దినోత్సవం ద్వారా మనం ప్రజలలో అవగాహన పెంపొందించాలి, పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయాల వైపు వారి దృష్టిని మళ్లించాలి. ఇది కేవలం సంబరంగా గడిపే రోజే అయినప్పటికీ, దీని వెనుక ఉన్న సందేశం విశ్వ వ్యాప్తి చెందాల్సినదిగా ఉంది. ప్లాస్టిక్ సంచుల వల్ల ఏర్పడుతున్న అపారమైన పర్యావరణ నష్టాన్ని గుర్తుచేస్తూ, దానికి ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ఆధునిక జీవన శైలిలో వేగవంతమైన వినియోగదారుల సంస్కృతి పర్యావరణాన్ని ఆపద లోకి నెట్టిన తరుణంలో, ప్రతి చిన్న మార్పు గొప్ప మార్పును కలిగించ గలదని ఈ దినోత్సవం మనకు తెలియ జేస్తోంది. ప్లాస్టిక్ అనేది ఆవిష్కరణగా కనిపించినా, కాలక్రమంలో అది విధ్వంసకరంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 30 కోట్ల టన్నులకు పైగా ప్లాస్టిక్ తయారవుతోంది. అందులో సుమారు 50% ఒక్కసారి మాత్రమే ఉపయోగించబడి పారేసే విధంగా ఉంటుంది. వీటిలో కేవలం 9 శాతం మాత్రమే రీసైకిల్ అవుతుండగా, మిగిలినవి నేలలో, సముద్రాలలో శాశ్వతంగా పేరుకు పోతున్నాయి. భారత దేశంలో ప్రతి ఏడాది సుమారు 34 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థం ఉత్పత్తి అవుతోంది. ఇందులో దాదాపు 60 శాతం మాత్రమే సేకరించ బడుతుంది. మిగిలిన వాటిని వ్యవస్థాపితంగా నిర్వహించక పోవడం వల్ల అవి నేల, నీరు, గాలి తదితర మూలాలను కలుషితం చేస్తున్నాయి. ప్లాస్టిక్ సంచులు సముద్ర జీవులకు మరణ ఘంటికలుగా మారాయి. ప్లాస్టిక్ తిన్న మత్స్యాలు, తాబేళ్లు, సముద్ర పక్షులు కోట్ల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, 2050 నాటికి సముద్రాల్లో చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉండే ప్రమాదం ఉన్నదని యూఎన్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ప్లాస్టిక్ మిగతా జీవజాలంతో పాటు మానవ ఆరోగ్యం పైనా కీడు చేస్తోంది. ప్లాస్టిక్ సంచుల తయారీలో ఉపయోగించే కెమికల్స్ గాలి ద్వారా, నీటి ద్వారా మన శరీరం లోకి చేరి అనేక జీర్ణ, హార్మోనల్ సమస్యలకు దారి తీస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో పేపర్ సంచులు ప్రకృతి మిత్రంగా, సమాజానికి మేలు చేసే మార్గంగా అభివృద్ధి చెందుతున్నాయి. పేపర్ బ్యాగులు పూర్తిగా బయో డిగ్రేడబుల్, అంటే తక్కువ వ్యవధిలోనే మట్టిలో కలిసి పోతాయి. కొన్ని వారాల వ్యవధిలో అవి పూర్తిగా కరిగిపోయే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఇది ప్లాస్టిక్‌కు వేల రెట్లు మంచిదని చెప్పవచ్చు. పేపర్ బ్యాగులు పునర్వినియోగ పరచదగినవే కాకుండా, పునరుత్పత్తి సామర్థ్యంతో కూడుకున్నవిగా కూడా ఉన్నందున వనరుల దుర్వినియోగం నివారించవచ్చు. ఇవి పాత కాగితాలతో తయారయ్యే అవకాశం ఉండడం వల్ల చెట్ల నరికివేతను కూడా తక్కువ చేస్తుంది. పేపర్ సంచుల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఉత్సాహం కలుగుతుంది. స్వయం సహాయక బృందాలు, గృహ పరిశ్రమలు, చిన్న తరహా సంస్థలు పేపర్ బ్యాగుల తయారీలో పాల్గొనడం ద్వారా ఉపాధిని పొందుతున్నాయి. ప్రత్యేకంగా గ్రామీణ మహిళలకు ఇది ఆదాయ మార్గంగా మారుతోంది. పేపర్ బ్యాగుల రంగం స్వయం ఉపాధికి అనువైనదిగా నిరూపిత మవుతోంది. ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధించాయి. కానీ నిషేధం అమలులో ఖచ్చితత్వం ఉండాలి. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెరిగితేనే ఈ ప్రయత్నాలు ఫలిస్తాయి. వినియోగ దారులు దుకాణాలకు వెళ్తున్నప్పుడు తమతో పేపర్ బ్యాగులు లేదా జ్యూట్ సంచులు తీసుకెళ్లడం అలవాటుగా మార్చుకోవాలి. వ్యాపారులు కూడా పర్యావరణ హితం కోసం ప్రయత్నించి, ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ సంచులనే అందించాలి. స్కూళ్లు, కాలేజీలు, సేవా సంస్థలు ఈ విషయంపై విద్యా సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణలో వ్యక్తిగత బాధ్యత ఎంతో ముఖ్యమైనది. ప్రతి ఒక్కరి మార్పే ప్రపంచం మారడానికి తొలి మెట్టు. ఒక పేపర్ బ్యాగ్ ఉపయోగించడం చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ అదే సంచి ఒక చేపను, ఒక చెట్టును, ఒక ఊపిరి తిత్తును కాపాడే పరిణామంగా మారవచ్చు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడమంటే నిషేధించే ప్రయత్నం కాదు. అది మన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకునే చైతన్య బద్ధమైన నిర్ణయం. ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం ప్రతి మనిషికీ ఒక ప్రశ్న వేస్తుంది – మనం భూమికి మిత్రులమా? లేక శత్రువులమా లేక ముప్పులమా? ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పి పేపర్ బ్యాగ్‌ను స్వీకరించడం ద్వారా మనం ప్రకృతి పక్షంలో నిలబడి, భూమిని భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించ గలమని ఈ దినోత్సవం స్పష్టంగా తెలియ జేస్తోంది.

# తెలుగు సాహిత్యానికి ఇరివెంటి ఎనలేని సేవలు

చుట్టూరా ఆవరించుకుని వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది” అనే ధ్యేయంతో 1963లో విజయ దశమి అక్టోబరు 27 నాడు యువభారతి ఆవిర్భవించింది. యువభారతి సంస్థ “సమయపాలన మా క్రమశిక్షణ” నినాదంతో, సాహిత్య సభలను ఒక ప్రత్యేక ఒరవడి, శైలిలో నిర్వహించడం, అత్యధికస్థాయిలో సాహిత్య ప్రసంగాలను/ఉపన్యాసాలను పుస్తకరూపంలో తీసుకురావడం ద్వారా, సాహిత్యాసక్తపరులకు పఠనయోగం కల్పించడంలో అర్థ శతాబ్దకాలంగా, స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న నేపథ్యంలో, అసామాన్య సేవలను అందించడం ప్రధాన ధ్యేయ లక్ష్యాలతో సంస్థ నిర్వహింప జేసుకోవడంలో తనదైన ప్రత్యేకతను సంతరించుకున్న సాహితీ సాంస్కృతిక సంస్థ. ఈ సాహితీ సంస్థకు స్థాపకులుగా, అధ్యక్షులుగా పనిచేశారు ఇరివెంటి కృష్ణమూర్తి. తెలంగాణ ప్రాంతానికి చెందిన తొలితరం కథకులలో ఇరివెంటి కృష్ణమూర్తి (1930 – 1989) ఒకరు. ఆయన 1966–67 నుండి ఆమరణాంతం యువభారతి అధ్యక్షులు. ఆయన చుట్టూరా చేరిన సాహిత్యాభిమానులు ఎందరో ఆయనతో స్ఫూర్తి పొందారు. ఎంతటి సమస్యనైనా అందరి అభిప్రాయాలూ సావకాశంగా విని చిరునవ్వుతో పరిష్కరించి క్రియాశీలురను చేయడం ఆయన ప్రతిభ. ఆయన మహబూబ్నగర్ జిల్లాలో 1930 జూలై 12న జన్మించారు. ‘యువభారతి’ సాహిత్య సంస్థను తీర్చిదిద్ది 20 ఏళ్లపాటు నిర్వహించారు. ఈ సంస్థకు అధ్యక్షుడిగా పనిచేశారు. చిన్ననాడే నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలుకెళ్లారు. కారాగార శిక్ష అనుభవించారు. కృష్ణమూర్తి సికింద్రాబాదులోని యువభారతి సాహిత్య, సాంస్కృతిక సంస్థకు 1968 నుంచి 20 ఏళ్లపాటు నిర్వహించారు. యువభారతి సంస్థకు అధ్యక్షుడిగా ఉండి తెలంగాణలో సాహిత్య వికాసానికి కృషి సల్పినారు. 1979 నుంచి 1985 వరకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, 1986 నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యదర్శిగా ఉంటూ తెలుగు సాహిత్య లోకానికి ఎనలేని సేవలు చేశారు.

# విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త కొమర్రాజు

తెలుగు పాఠకులలో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని గురించి వినని వారుండరు. చారిత్రక గ్రంథ రచనకు అనేక మందిని ప్రోత్సహించిన, వెలువరించిన సంస్థ అది. ఆ సంస్థకు వ్యవస్థాపకుడు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు. బహుభాషా పండిత్యానికి, మేథోనైశిత్యానికీ, చారిత్రక పరిశోధనకీ, పరిశీలనా దృష్టికీ ఆయన నిలువుటద్దం. యావజ్జీవితాన్ని చారిత్రక పరిశోధనకు ఆయన అంకితం చేసిన కృషీవలుడు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (మే 18, 1877 – జూలై 12, 1923) తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త, విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన విజ్ఞానవేత్త. ఎందరో సాహితీ మూర్తులకు ఆయన సహచరుడు, ప్రోత్సాహకుడు, స్ఫూర్తి ప్రదాత. నిద్రాణమైన తెలుగుజాతిని మేలుకొలిపిన గొప్ప వ్యక్తులలో లక్ష్మణరావు ఒకడు. లక్ష్మణరావు సంఘ సంస్కరణాభిలాషి, బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహం, భోగం మేళాల నిషేధం, అస్పృశ్యతా నివారణ, సముద్రయానం, అంతశ్శాఖా వివాహం వంటి వాటిని ప్రోత్సహించాడు. స్త్రీలలో విద్యాభివృద్ధికి తన సోదరి అచ్చమాంబతో కలసి ప్రయత్నించాడు. రాత్రిళ్ళు హరిజనులకు విద్య నేర్పే కార్యక్రమంలో పాల్గొన్నాడు. 1877 మే 18న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలలో జన్మించిన ఆయన ప్రాథమిక విద్యను భువనగిరిలో పూర్తిచేశాడు. అక్కా, బావల వద్ద నాగపూరులో ఉంటూ మరాఠీ భాషను నేర్చుకున్నాడు. 1900 సంవత్సరంలో బి.ఎ. పట్టా పుచ్చుకొని, తరువాత ప్రైవేటుగా చదివి, 1902లో ఎమ్.ఏ.లో ఉత్తీర్ణుడ య్యాడు. మరాఠీ భాషలో వ్యాసాలు, పద్యాలు వ్రాసాడు. తెలుగు, మరాఠీ, ఆంగ్లం, సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, హిందీ భాషలలోనూ ఆయన ప్రావీణ్య తను సంపాదించాడు. విద్యాభ్యాస మైనాక మునగాల రాజా నాయని వెంకట రంగారావు సంస్థానములో ఉద్యోగము లభించగా, రాజా ప్రోత్సాహం వల్ల సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూ, ఆర్థిక సహాయాన్ని పొంది, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయ గలిగాడు. కొమర్రాజు లక్ష్మణరావు, నాయని వెంకటరంగారావు, రావిచెట్టు రంగారావు, ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి



వంటివారితో కలసి హైదరాబాదు లోని నాటి రెసిడెన్సీ బజారులో రావిచెట్టు రంగారావు స్వగృహంలో 1901 సెప్టెంబర్ 1 న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమును స్థాపించారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష స్థితిని మెరుగుపరచడమే ముఖ్యోద్దేశ్యంగా అధునాతన పద్ధతులలో ప్రారంభమైన మొదటి గ్రంథాలయం ఇదే. అలాగే లక్ష్మణరావు, నాయని వేంకటరంగారావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రావిచెట్టు రంగారావు వంటివారు 1906 లో హైదరాబాదులో విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి స్థాపించారు. తద్వారా 1906 – 1910 మధ్యకాలంలో మండలి 30 పైగా గ్రంథాలను ప్రచురించడం జరిగింది. గ్రంథాలన్నింటిలోనూ సంపాదకునిగా లక్ష్మణరావు పాత్ర మరువ లేనిది. 1922 డిసెంబర్ 27 న హైదరాబాదులో లక్ష్మణరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు కలసి ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించారు. తెలంగాణ శాసనాలు, షితాబుఖాను చరిత్ర మొదలైన గ్రంథాలను ఈ సంస్థ ప్రచురించింది. తరువాత దీనిని లక్ష్మణరాయ పరిశోధక మండలిగా మార్చారు. 1916 కొవ్వూరులో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించినవారిలో లక్ష్మణరావు ఒకడు. మొదటినుండి యావజ్జీవ సభ్యుడుగా ఉండడమే కాకుండా, కొంతకాలం దానికి కార్యదర్శిగా కూడా ఉన్నాడు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒకయెత్తు, విజ్ఞాన సర్వస్వం ఒక్కటీ ఒకయెత్తు. బ్రిటిష్ ఎన్సైక్లోపీడియా తరహాలో ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగువారికి పంచాలని, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912–13 కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకొన్నాడు. తాను ప్రధాన సంపాదకునిగానే కాదు, ప్రధాన రచయితగా కూడా పనిచేశాడు. లక్ష్మణరావే ఒక విజ్ఞాన సర్వస్వం. ప్రతివిషయాన్ని కూలంకషంగా పరిశోధించి, సమగ్రమైన స్వతంత్ర వ్యాసంగా వ్రాసేవాడు. మొదట ‘అ’కారాదిగా నెలకు నూరు పేజీల చొప్పున దీనిని వెలువరించారు. రేయింబవళ్ళు శ్రమించి, మూడు సంపుటములు ప్రచురించారు. ఇందులో విజ్ఞాన శాస్త్రము, భాష, ఖగోళ శాస్త్రము, చరిత్ర, కళ వంటి వివిధ విషయాలపై ఉన్న నూరు వ్యాసాలలో ఆయన స్వయంగా 40 వ్యాసాలను కూర్చాడు. అధర్వవేదం, అద్వైతం, అభిజ్ఞాన శాకుంతలం, అలంకారాలు, అష్టాదశ మహాపురాణాలు, అట్ట బైండు, అష్టాధ్యాయి వంటి ఎన్నో వైవిధ్యమైన విషయాలపై ఆయన వ్యాసాలు వ్రాశాడు. “అ”కారంతో మూడు సంపుటాలు పూర్తిచేసిన తరువాత “ఆంధ్ర” సంపుటాన్ని తయారు చేసే పనిలో లక్ష్మణరావు రాత్రింబవళ్ళు శిలాశాసనాలు, ఇతర గ్రంథాల పరిశోధనలో గడిపాడు. ఆ సమయంలో ఆయనకు ఉబ్బసం వ్యాధి ఉధృతమై, మదనపల్లెలో కొంతకాలం విశ్రాంతి తీసుకొని మళ్ళీ మద్రాసు వచ్చాడు. ఆంధ్ర సంపుటం వ్రాయడానికి శాసనాలు పరిశీలిస్తూనే 1923 జూలై 12 న 46 యేళ్ళ వయసులోనే కొమర్రాజు లక్ష్మణరావు మరణించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు మరణించిన ఇంటిలో, అదే గదిలో లక్ష్మణరావు కూడా మరణించడం గమనార్హం.



# డిగ్రీలో డ్యూయల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలి

**ఆఫ్లైన్లో అడ్మిషన్లు ప్రారంభించాలి..**

**ఎస్ఎఫ్ఐ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**డిగ్రీలో డ్యూయల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని, అడ్మిషన్లు ఆఫ్లైన్లో ప్రారంభించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ తూర్పుగోదావరి జిల్లా కమిటీ డిగ్రీ ఆర్.జె.డి కరెస్పాన్డెంట్ సుబ్రహ్మణ్యం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు, సహాయక కార్యదర్శి ఎస్. కనక, కె. జ్యోతిర్మయి మాట్లాడుతూ రోజుకో మాట పూటకో విధానంలా ఉన్నత విద్యామండలి తీరు ఉందని, డ్యూయల్ డిగ్రీ విధానం అమలు పరుస్తున్నామని ఉత్తర్వులు ఇచ్చి తిరిగి రివ్యూ జరిపి సింగిల్ మేజర్ విధానం కొనసాగిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ విధానాలను నిలదీసిన విద్యాశాఖ మంత్రి లోకేష్ నేడు అదే బాటలో అడుగులు వేస్తున్నారని గుర్తచేసారు. రాష్ట్రంలో ఉన్న స్టేక్ హోల్డర్స్తో సంప్రదించకుండా ఇష్టానుసారంగా నెలకో నిర్ణయం చేయడం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమే అని దుయ్యబట్టారు. గత నిర్ణయానికి అనుగుణంగా డిగ్రీలో డ్యూయల్ మేజర్ కొనసాగించాలని డిమాండ్ చేసారు. అదే విధంగా ఇంటర్న్షిప్ భారాన్ని తగ్గించి, మైనర్ సబ్జెక్టకు క్రెడిట్ పాయింట్స్ పెంచాలని కోరారు. విద్యార్థి – చదువుకు తగ్గట్టుగా ఇంటర్న్షిప్ ఇవ్వాలని, ఇంటర్న్షిప్ చేస్తున్న సందర్భంలో విద్యార్థులకు తగిన స్టైఫండ్ ఇచ్చే – విధంగా సంబంధిత పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటర్న్షిప్ చేస్తున్న ప్రాంతాలలో – విద్యార్థులకు భద్రత ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫలితాలు వెలవడి మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకూ అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించకపోవడం దుర్మార్గం అన్నారు. రోజురోజుకి డిగ్రీలో చేరే వారి సంఖ్య తగ్గుముకం పడుతున్న నేపథ్యంలో ఉన్నత విద్యామండలి వైఖరి డిగ్రీ విద్యను మరింత వెనక్కినెట్టే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం



చేశారు. కావున అఫ్లైన్ పద్ధతిన డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు చైతన్య, శివ బాలాజీ, కార్తిక్, హేమంత్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# జీతెలుగులో అందమైన ప్రేమకథతో సరికొత్త సీరియల్ "జయం'

**– ప్రేమ, పట్టుదల, బాధ్యతల నడుమసాగే ప్రజలను ఆకట్టుకునే సీరియస్**

**– ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు..**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎల్లప్పుడూ వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు సరికొత్త సీరియల్ 'జయం' తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమ, మోసం, పట్టుదల, బాధ్యతల నడుమ సాగే సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జయం. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఎలా ముందుకు సాగాలో తెలిపే స్ఫూర్తివంతమైన కథతో ఈ సీరియల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆకట్టుకునే కథతో రానున్న జయం, జులై 14న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 8 గంటలకు, మీ జీ తెలుగులో! జయం సీరియల్ కథ మాజీ బాక్సర్ రుద్రప్రతాప్(శ్రీరామ్ వెంకట్), పేదింటి అమ్మాయి గంగావతి (వర్షిణి) జీవితాల చుట్టూ తిరుగుతుంది. రుద్ర తన సోదరుడి మరణం, చెరగని గాయాలతో కూడిన గతంతో సతమతమవు తుండగా, పేదరికం, తల్లి గండంగా సాగుతుంది. వీరిద్దరూ ఎలా కలుస్తారు? వారి మధ్య ప్రేమ చిగురిస్తుందా? గతాన్ని అధిగమించి ముందుకు వెళ్లగలరా? సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు ప్రసారమయ్యే జయం సీరియల్ తప్పకుండా చూడాల్సిందే. ప్రముఖ నటుడు శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ, "జయం ఒక




ప్రత్యేకమైన కథ, ఇది ఇప్పటివరకు నేను పోషించిన పాత్రలకు భిన్నమైనది. బాక్సింగ్ కోచ్గా రుద్ర పాత్రలో నటించడం నాకు సవాలుగా, అదే సమయంలో ఉత్సాహంగా అనిపించింది. మా నటీనటులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు. ప్రేక్షకులు ఈ ధారావాహికను తప్పకుండా ఆదరిస్తారని ఆశిస్తున్నాం," అన్నారు. జయం సీరియల్ జులై 14 నుంచి ప్రతి సోమవారం నుంచి శనివారం రాత్రి 8 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ సీరియల్ ప్రారంభంతో ఇతర ధారావాహికల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. జులై 14 నుంచి, చామంతి రాత్రి 8:30 గంటలకు, జగద్ధాత్రి రాత్రి 9 గంటలకు ప్రసారమవుతాయి. దయచేసి జీ తెలుగు ప్రేక్షకులు గమనించగలరు.

# విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ విద్యాసంస్థలు

**పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా..?**

**ఇటువంటి చర్యలు పాల్పడుతున్న కళాశాల గుర్తింపును రద్దు చేయాలి**

**పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం నాడు రాష్ట్ర రాజధాని అమరావతి లోని ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ ఇందిరా కు వినతిపత్రాన్ని అందజేశారు అని ఒక ప్రకటనలో తెలిపారు.కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఐఐటి జేఈఈ మెయిన్స్ ,నీట్ పుస్తకాల పేర్లతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, తక్షణమే విద్యాశాఖ అధికారులు గుర్తింపు రద్దు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ,ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు అక్రమంగా పుస్తకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన గుర్తింపు రద్దు చేయాలని పిడిఎస్సి రాష్ట్ర అధ్యక్షులు రఫీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రఫీ,కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విధంగా పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు. కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ,నీట్ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ,ప్రైవేట్ కళాశాలలో కరకర వసతులతో విద్యను బోధిస్తున్నారని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలుకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్ యు



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు, రాష్ట్ర కోశాధికారి రూప శంకర్, రాష్ట్ర నాయకులు నాగరాజు, సోమశేఖర్, శీను, నవీన్, వెంకటేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# 14 నుండి నన్నయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో జూలై 14 నుండి 19 వరకు "క్వాంటం టెక్నాలజీస్ ఆపర్చునిటీస్ అండ్ త్రెట్స్" అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలిపారు. విశ్వవిద్యాలయంలో దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేశారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఇ) ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ (ఏ టి ఏ ఎల్) నుండి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడానికి అనుమతి లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా డాక్టర్ వి పెర్సిస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ గా డాక్టర్ జి. కీర్తి మరిట వ్యవహరిస్తారని తెలిపారు. ఎఫ్ డి పి ప్రోగ్రాం వక్తలుగా ఐ.సి.ఎ.ఆర్. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ ఫర్ కమర్షియల్ అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హెచ్. రవిశంకర్, ఐబీఎం క్వాంటమ్ ఎడ్యుకేటర్, సీఈవో అనుతంత్ర బెంగళూరు డా. జయకుమార్ వైద్యశంకర్, ఎన్ ఐ టి ఆంధ్రప్రదేశ్ డా. కార్తీక్ శేషాద్రి, ఎన్ఐటి వరంగల్ డా. సంజయ కుమార్ పాండా, ఐఐఐటి ధార్వాడ్ కర్ణాటక డాక్టర్ అశ్వత్ బాబు హెచ్, అనుతంత్ర ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బెంగళూరు డా. సత్యప్రకాష్ పళనియప్పన్, డిపార్ట్మెంట్ ఆఫ్ సిఎస్ఇ ఎంఎన్ఐటి జైపూర్ డా. పిల్లి ఇమ్మాన్యుయేల్ శుభకర్ హాజరై క్వాంటం టెక్నాలజీ పై ఉపన్యాసం ఇస్తారని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులంతా కార్యక్రమానికి హాజరై చక్కని అకాడమిక్ వాతావరణం లో క్వాంటం టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.



## యువత మత్తుకు బానిస భవిష్యత్తు పాడు చేసుకోకండి

**డీఎస్పీ శ్రీకాంత్.**

**ఫోక్స్, సైబర్ నేరాలు పట్ల అవగాహన.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** యువత గంజాయి మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తు పాడుచేసుకోవద్దని రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం బూరుగుపూడి వికాస్ ఫార్మసీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు గంజాయి, లిక్కర్, ఫోక్సో, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి, లిక్కర్ వంటి మత్తు పదార్థాలకు బానిసై, తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్న సందర్భాలు కొక్కోలాలుగా ఉన్నాయన్నారు. విలాసాల ముసుగులో అత్యాశకు పోయి ఆన్లైన్లో బెట్టింగ్లు, యాప్ లోన్లు వంటి వాటికిలోనే ఆత్మహత్య చేసుకున్న వైనాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. గంజాయి క్రయవిక్రయాలు, ఆన్లైన్ బెట్టింగ్, అసాంఘిక కార్యక్రమాలు తమ దృష్టిలోకి వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అదేవిధంగా ఫోక్సో చట్టాల పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం, త్రిబుల్ డ్రైవింగ్, వాహనాలు రికార్డులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ మైనర్లకు వివాహాలు జరుగుతున్న, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఎటువంటి కఠిన చర్యలు ఉంటాయో తెలియజేశారు. యువత ఎటువంటి మత్తుప్రదార్థాలకు బానిస కాకుండా చదువుల పట్ల శ్రద్ధ వహించి, ఉన్నత శిఖరాలు అధిరోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, వికాస్ ఫార్మసీ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీస్థలాల యజమానులకు నోటీసులు.

**బిజిల్లా కలెక్టర్ ప్రశాంతి.**



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** గ్రామాల్లో నగరాల్లో ఖాళీస్థలాల యజమానులు తమస్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ నగరాలు, గ్రామాల్లో చాలా ప్రదేశాల్లో నివాసాల మధ్యలో ఏళ్ల తరబడి ఖాళీ స్థలాల అపరిశుభ్రంగా, పిచ్చిమొక్కలతో ప్రజలు తీవ్రఇక్కట్లు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీంతో దోమలు, పందులు, వ్యాధికారక క్రిమికీటకాలు,పాములు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇప్పటికే పలు ఫిర్యాదులు కూడా అందాయన్నారు. దీంతో నగరంలో స్వచ్ఛతను కాపాడేందుకు గ్రామ, వార్డు సచివాలయాల వారీగా కాళీస్థల యజమానులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల మధ్యలోని ఖాళీస్థలాల్లో కంపచెట్లతో అపరిశుభ్రంగా ఉంటే నోటీసులు జారీ చేస్తున్నట్లు వివరించారు. స్పందించని యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కనుక ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.

## సింగవరం లో గ్యాస్ సిలెండర్ పేలి ఇల్లు దగ్ధం

**మరోమారు సేవా గుణాన్ని చాటుకున్న బత్తుల వెంకట లక్ష్మి**



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, సింగవరం గ్రామానికి చెందిన ముప్పల తాతబ్బాయి కుమారుడు అప్పలరాజు ఇంటిలో గ్యాస్ సిలెండర్ పేలడం వలన ఇల్లు కాలిపోయిందని, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని, సంబంధిత వివరాలను తెలుసుకొని, బాధితులను పరామర్శించారు. ఈ ప్రమాదంలో రూ. 30000 నగదు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డు కాలిపోయాయని తెలుసుకున్న వెంకటలక్ష్మి బత్తుల బలరామకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణమే రూ. 5000 నగదు, 25 కేజీల బియ్యం, బట్టలు, దుప్పట్లు అందజేయడం ద్వారా బత్తుల వెంకట లక్ష్మి తమ సేవా గుణాన్ని మరోమారు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం సచివాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవం




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామ సచివాలయంలో డాక్టర్ ఏ వి కె చైతన్య ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.

# పాఠశాలపై కావాలని దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

- ప్రభుత్వ పథకాలు చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులు
- గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం చాలా దారుణం
- ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ప్రకటన

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కొందరు వైకాపా నాయకులు దుర్బుద్ధితో చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నట్లు ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న సమయంలో విద్యార్థులకు వడ్డించే భోజనంలో అన్నం సరిగా ఉడకకపోవడంతో ఆహారం తిన్న 6గురు విద్యార్థులకు అరగక కడుపునొప్పి రావడం జరిగిందని , వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు స్పందించి ప్రక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేయించగా అంతా ఆరోగ్యంగానే ఇంటికి వెళ్లడం జరిగిందని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు తెలిపారు. కొందరు తమ గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కావాలనే పాఠశాలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇదే గ్రామం వైకాపాకు చెందిన ఆకుల నాగేంద్రరావు అనే వ్యక్తి కూతురు కూడా ఇదే పాఠశాలలో చదువుతుండగా , గురువారం జరిగిన పేరెంట్స్ – టీచర్స్ ఆత్మీయ సమావేశానికి మంచి స్పందన రావడం, వేడుక గొప్పగా జరగటం చూసి ఓర్వలేక నాగేంద్రరావు అనవసరమైన జోక్యంతో 4 మండలాల మీడియా (వాట్సాప్) గ్రూపులలో విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మెసేజ్ పెట్టాడని తెలిపారు. ఈ విషయంలో కనీసం ఉపాధ్యాయుల పాత్ర ఏమీ లేదని , పాఠశాలలో పనిచేస్తున్న వంట మనిషి అలివేలు నిర్లక్ష్యం ఇందుకు కారణమని తెలిసి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు గుండె సుధాకర్ హెచ్చరించి వెంటనే వంట మనిషిని సస్పెండ్ చేసి మరొక వంట మనిషిని నిర్ణయిస్తున్నట్లు తెలిపారు. కానీ తల్లికి వందనం పథకం సక్సెస్ అయ్యి , పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ చూసి ఓర్వలేక తమ గ్రామంలోని వైకాపా వాళ్లు ఇటువంటి అసత్య ప్రచారం చేస్తున్నారని , ఇక్కడ ప్రమాదం ఏమీ జరగలేదని విద్యార్థులు దూరప్రాంతాల నుంచి వచ్చి హాస్టల్ లో జాయిన్ అయి మంచి చదువులు చదువుతుంటే ఓర్వలేని వైకాపా మూకలు ఈ విధంగా గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం చాలా దారుణమని , దీనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామని , ఎవరైనా ఇందులో పాత్రధారులు ఉంటే విచారించి చర్యలు తీసుకోవటానికి వెనకాడే సమస్య లేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అవకతవకలు జరిగిన తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఊరుకునే సమస్య లేదు. ఈ ప్రభుత్వంలో ఎవరైనా ఎటువంటి ఘర్షణలు సృష్టించడానికి ప్రయత్నం చేసిన అధికార యంత్రాంగానికి తెలియజేయాల్సి ఉంటుందని , గ్రామంలో అనవసరమైన రాద్ధాంతం చేయవద్దని తెలియజేస్తున్నట్టు ఆయన పత్రికాముఖంగా తెలిపారు. ఈ ప్రకటనలో సర్పంచ్ ఉలవల శివకనకరాజు , ఉపసర్పంచ్ మడకం నరసింహారావు , స్కూల్



కమిటీ అధ్యక్షుడు గుండె సుధాకర్ , తదితరులు ఉన్నారు.

# విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా సెయింట్ ఆన్స్ పాఠశాల

- రామాలయ భూములు ఈ పాఠశాలకు ఎలా సంక్రమించాయి..?
- దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఫీజులు పేరుతో దోపిడీ చేస్తున్నారని దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య ఆరోపించారు. ఈ పాఠశాలకు విద్య హక్కు చట్టంతో పనిలేదు అనుకుంటా , గత ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వమే ఫీజులు నియంత్రణ చేసి , ప్రభుత్వం విధించిన ఫీజులనే వసూలు చేయాలని నిబంధనలు జారీ చేస్తే, ప్రస్తుతం ఈ సెయింట్ ఆన్స్ పాఠశాల అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఈ పాఠశాల పట్టణ ప్రాంతాల్లో మాదిరిగా ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు. అధిక ఫీజులే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా తమ పాఠశాలలోనే బుక్స్ , పాఠశాల యూనిఫామ్ ఇతరత్రా మొత్తం తమ దగ్గర కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం , సెక్షన్ 12 (1 )సి ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాల 25 శాతం నిరుపేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలని చెబుతుంటే, గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ పాఠశాల మాత్రం విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి నిరుపేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించడం లేదని తెలిపారు. అదేవిధంగా మీ ప్రతాపం నిరుపేద ఇండ్లలో నివసించే వారి మీద కాకుండా ఈ పాఠశాల దేవస్థానం భూముల్లోకి ఎలా వచ్చిందో ఒకసారి విచారణ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఏ విధంగా దేవస్థానం వద్ద నుంచి గిరిజనుల పేరుతో ఈ భూములను ఏ ఉద్దేశంతో కొనుగోలు చేశారో, ఆ ఉద్దేశం నెరవేరిందా..! లేకుంటే ఈ పాఠశాల నిర్మించడానికి దేవస్థానం భూములు కొనుగోలు చేశారా..? అనేది అధికారులు ఆలోచించాలని తెలిపారు.




అధికారులు స్పందించి మారుమూల గిరిజన ప్రాంతంలో ఉన్న ఈ సెయింట్ ఆన్స్ పాఠశాల యొక్క ఫీజుల దోపిడీని అరికట్టి , అసలు ఈ పాఠశాల నిర్మాణానికి దేవస్థానం భూములు ఏ విధంగా ఇచ్చారో సమగ్ర విచారణ జరిపి దేవస్థానం భూములను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నట్లు ముద్ద పిచ్చయ్య పేర్కొన్నారు.

# వరదలపై ఐటీడీఏ పీఓ అధికారులతో సమీక్ష సమావేశం

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో రాబోయే గోదావరి శబరి వరద సంబంధించిన అంశాల గురించి శుక్రవారం సమీక్షించడం జరిగినది. రాబోయే గోదావరి వరదలకు సంబంధించిన కావలిసిన సదుపాయాలు గురించి కూలంకషంగా చర్చించి ఈ క్రింది అంశాల గురించి సమీక్షి చేశారు.ముఖ్యముగా దోమ తెరల పంపిణీ , రిలీఫ్ సెంటర్ లో ఉండే ప్రజల కొరకు బారకలు పంపిణీ , 440 గర్భిణీ స్త్రీల గుర్తించడం జరిగినది అని అలాగే 3 కంట్రీ బోట్స్ ను వైద్య సిబ్బంది కి కేటాయించడం జరుగుతుంది అని ప్రతి %ూాంజ% లో జెనరేట్స్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు బొదునూరు నుండి ఏడుగురాళ్ల పల్లి రోడ్డు ఫారెస్ట్ పెర్మిషన్ రావటం జరిగినది అని ఈ రోడ్ వెంటనే యుద్ధ ప్రాతిపదిక న పనులు మొదలూ పెట్టాలని ప్రాజెక్టు అధికారి ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ గారికి ఆదేశించడం అయినది. ప్రతి %ూాంజ% లో జెనరేట్స్ కూడా డీసెల్ అందించడం జరుగుతుంది. వరద సమయంలో త్రాగు నీరు లో క్లోరిన్ టాబ్లెట్స్ ఏర్పాటు చేయటం జరిగినది అని అదేవిధంగా పెద్ద మట్టా పల్లి లో సబ్ సెంటర్ లో సరిపడ మందులు ఏర్పాటు చేయటం జరిగినది. కరెంట్ లేని సమయంలో లైటింగ్ కొరకు డీసెల్ అందించడం జరుగుతుంది అని రిలీఫ్ సెంటర్స్ హ్యాండ్ బోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆసుపత్రుల లో అదనపు మంచాలు ఏర్పాటు చేయటం జరుగుతుంది అని ప్రజా ప్రతినిధులు మరియు వరద కు గురి అయ్యే గ్రామ పెద్దల అందరితో ఒక వాట్సప్ గ్రూపు త్వరలో ఏర్పాటు చేయటం జరుగుతుంది.అలాగే వరద సమయంలో క్షేత్ర స్థాయి లో అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ప్రాజెక్టు అధికారి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ , బాల కృష్ణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరులు మురళి , ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, రాజ్కుమార్ పరిపాలన



అధికారి, ఐటిడిఏ చింతూరు ఆఫీస్,ధర్మేంద్ర గారు పరిపాలన అధికారి, సబ్ కలెక్టర్ ఆఫీస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తుది శ్వాస వరకు సమాజ సేవలో..

## హిందుత్వం, జాతీయవాదం, సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయం

**హైదరాబాద్ :** బీజేపీ అధిష్ఠానం తన రాజీనామాను ఆమోదించిన అనంతరం గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. పదవుల కోసం తాను ఈ నిర్ణయం తీసుకోలేదని, తుది శ్వాస వరకు సమాజ సేవలో నిమగ్నమవుతానని, హిందూ సమాజం హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని ఆయన ఆ ట్వీట్లో పేర్కొన్నారు. సుమారు 11 సంవత్సరాల క్రితం తాను బీజేపీలో చేరిన విషయాన్ని రాజాసింగ్ గుర్తు చేసుకున్నారు. ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో పాటు హిందువుల హక్కుల పరిరక్షణ కోసం తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఆ తరువాత బీజేపీ తనపై నమ్మకంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యే టిక్కెట్టును ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన బీజేపీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తన రాజీనామాను బీజేపీ అధిష్ఠానం ఆమోదించిందని ఆయన తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో లక్షలాది మంది బీజేపీ కార్యకర్తలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. తాను పదవి కోసం, అధికారం కోసం లేదా వ్యక్తిగత కారణాల కోసం రాజీనామా చేయలేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. హిందుత్వ సేవ కోసమే తాను జన్మించానని, తుది శ్వాస వరకు హిందుత్వం కోసం పాటుపడతానని




ఆయన పేర్కొన్నారు. హిందుత్వం, జాతీయవాదం, సనాతన ధర్మ పరిరక్షణకు తాను ఎల్లప్పుడు చిత్తశుద్ధితో పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం అమర్ నాథ్ యాత్ర పర్యటనలో ఉన్న రాజాసింగ్ తిరిగి నగరానికి చేరుకున్న తర్వాత తన భవిష్యత్ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది...ఆయన ఇటీవల తన సన్నిహితులతో.. ఒక ప్రాంతీయ పార్టీ స్థాపించాలని యోచిస్తున్నట్లు చెప్పినట్లు తెలుస్తోంది..!ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా గోషామహల్ నియజక వర్గం నుండి ప్రతినిత్యం వహిస్తున్నారు... నగరంలో బీజేపీ కి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఆయన!

## .ఈనెల 13వ తేదీన కాకినాడ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు..




**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** ఈనెల 13వ తేదీన కాకినాడ శ్రీనగర్ ఆదిత్య కళాశాల సమీపంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ లో ఎన్నికలు జరగనున్నాయి. కాకినాడలోని మెడికల్ షాపుల హెూల్ సేల్ అండ్ రిటైల్ యజమానులు సుమారు 439 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రసవత్తరంగా మారిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి జి రాంప్రసాద్ సాయిరాం సత్యనారాయణ తలపడుతుండగా, కార్యదర్శి పదవికి ఆర్ దుర్గాప్రసాద్ సురేష్ బరిలో ఉన్నారు, కోశాధికారిగా రవిరా హనుమ లోకనాథ్ పోటీ చేస్తున్నారు. పోటీలో నిలుచున్న అభ్యర్థులు గెలుపు పై ఎవరికి వారే ధీమాగా ఉండగా కార్యదర్శి పదవి మాత్రం ఆర్ దుర్గాప్రసాద్ సురేష్ మధ్య గట్టి పోటీ నెలకొంది. 13వ తేదీ ఉదయం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించి మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదు గంటలకు వరకు ఎన్నికల నిర్వహిస్తారు. ఆ తర్వాత ఓట్ల లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

## .కాకినాడ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ దగ్గర కరెంటోళ్ళ నిరసన...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ ఏఐటీయూసీ అనుబంధ సంఘా ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కారం కొరకు దఫా దఫాల ఆందోళనలో పిలుపులో భాగంగా ఈరోజు కాకినాడలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వద్ద నిరసన ఆందోళన తెలియజేయడం జరిగింది. అనంతరం ఎస్సీ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. డిమాండ్స్... జేఎల్ ఎమ్ గ్రేడ్ 2 లకు పాత సర్వీస్ రూల్స్ ప్రకారం ఏ ఎల్ ఎమ్ ప్రమోషన్ ఇవ్వాలని,వివక్ష పూరిత నూతన సర్వీస్ రూల్స్ తక్షణమే రద్దు చేయాలని, చీపురుపల్లి రిక్స్ పరిధిలో వాయిదా పడ్డ ప్రొబేషన్ ప్రకటన వెంటనే చేయాలని, అక్టోబర్ 2019 నుండి సచివాలయ ఉద్యోగులకు అమలవుతున్న అన్ని రకాల సెలవులు జేఎల్ఎం గ్రేట్–2 లకు అమలు చేస్తూనే మెడికల్, కన్వేయన్స్, సిటీ సైకిల్ అలవెన్స్ బకాయిలతో సహ చెల్లించాలని, జి ఎల్ ఎం గ్రేడ్ –2 ఉద్యోగులకు స్పష్టమైన జాబ్ చార్ట్ విడుదల చేయాలని, విద్యుత్ సంస్థల్లో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని, తదితర డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో దఫా దఫాల పోరాటాలకు పిలుపునివ్వడం జరిగింది.

## ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ,

అండర్– 19 హాకీ టోర్నమెంట్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు..

జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, అండర్– 19 హాకీ టోర్నమెంట్ పోటీల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఆగస్టు నెలలో జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, అండర్–19 హాకీ టోర్నమెంట్ పోటీలకు చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పౌరసరఫరాల, ట్రాన్స్ పోర్ట్, ట్రాఫిక్ పోలీసులు ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో చేయాల్సిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, వసతి, భోజన సదుపాయాలకు సంబంధించి అనువైన ప్రదేశాలను పరిశీలించారు. క్వాష్ కోర్టు, వెయిట్ లిఫ్టింగ్, డీఎస్ఏ భవనాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ఆగస్టు ఒకటి నుంచి 12వ తేదీ వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు, ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జిల్లా క్రీడా మైదానం వేదికగా జరగనున్నాయన్నారు. ఈ రెండు కార్యక్రమాల నిర్వహణ జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వసతులు కల్పించాలన్నారు. ఇందుకు అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ నగర పాలక సంస్థ ఎడీసీ కేపీ.సుధాకర్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.దేవులా నాయక్, సమాచార శాఖ డీడీ డీ.నాగార్జున, ఎంహెచ్ఓ డా.పృథ్వీచరణ్, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, హాకీ ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ బి.రవిరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దళిత లాయర్ సతీష్ ను వేధించిన తిరుమలరావును బార్ అసోసియేషన్ నుంచి తొలగించాలి



**ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలో న్యాయవృత్తి చేసుకుంటున్న సాధనపల్లి సతీష్ ను సామాజిక మాధ్యమంలో వాట్సాప్ గ్రూపులో వేధిస్తూ అవమానపరుస్తూ ఇబ్బందికరంగా మెసేజ్లు పెడుతున్న లాయర్ తిరుమలరావును భద్రాచలం బార్ అసోసియేషన్ నుండి తొలగించాలని ప్రజాసంఘాలు బార్ అసోసియేషన్ కార్యదర్శి పూసల శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తిరుమలరావుపై భద్రాచలం బార్ అసోసియేషన్ కార్యవర్గం , అసోసియేషన్ నుండి తిరుమలరావును తక్షణమే తొలగించి అతనిని మూడు నెలల పాటు కోర్టుకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల, దళిత సంఘాల నాయకులు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు సీనియర్ నాయకులు శెట్టి రాజారత్నం , మాదిగ దండోరా ఎంఎస్పి నాయకులు అలవాల రాజా , మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి బుయ్యన వీరబాబు , కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు జయ , డేగల శివ , తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం , మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జనాభా పెరుగుదల వలన నిరోగ్యదత పెరుగుతుంది




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-**రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం సమావేశం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎచ్.రామక్రిష్ణ నేటి భారత దేశంలో జనాభా పెరుగుదల వలన నిరోగ్యదత పెరుగుతుందని,నేటి యువత డిగ్రీతో పాటు,స్కిల్ నేర్చుకోవాలని,కుటుంబ జీవితం,సామాజిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,లింగ వివక్షత లేకుండా ఉండాలి మరియు వివాహం చేసేటప్పుడు వయస్సును చూసుకోవాలని సమావేశంలో తెలియజేశారు.ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ బి.రవికుమార్ భారత దేశం జనాభాలో మొదటి స్థానంలో ఉందని,అదేవిధంగా యువత కూడా మనదగ్గరే ఉన్నారని,ఉపాధి అవకాశాలు కోసం కావలసిన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు.బిఏ విద్యార్థులు నవ్య,భవానీ ఇద్దరూ కూడా పెరుగుతున్న జనాభా వల్ల కలిగే లాభాలు,నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంను పురస్కరించుకుని విద్యార్థులు పోస్టర్ ప్రజెంట్ చేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ యువతలో పట్టుదల పని పట్ల నిబద్ధత, సహనం, విషయాలపట్ల అవగాహన ఉన్నప్పుడు మాత్రమే ఈ పోటీ ప్రపంచలో నెగ్గుకురాగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ సుదర్శన్, డా.రమణ,డా.లక్ష్మీ జనాభా దినోత్సవం కోసం ఉపన్యాసం ఇచ్చారు.ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం ప్రచార బ్యానర్ ఆవిష్కరించిన కలెక్టర్

**అమలాపురం , జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూలై 11:** ప్రపంచవ్యాప్తంగా జనాభా కు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటా రని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రపంచ జనాభా దినోత్సవం పుర స్కరించుకొని ప్రచార బ్యానర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాభా పెరుగుదల సవాళ్లు మరియు అవకాశాల గురిం చి అవగాహన పెంచడం లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి, వనరు లకు సమాన ప్రాప్యత, పునరుత్పత్తి హక్కులు మరియు లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయా లని సూచించారు. జనాభా దినోత్సవం, పెరుగుతున్న ప్రపంచ జనాభా వల్ల కలిగే క్లిష్టమైన సమస్యలపై దృష్టి ని ఈ దినోత్సవం ఆకర్షిస్తుం దన్నారు భారతదేశం వంటి దేశాలు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా మారుతున్నం దున, ఆరోగ్యం, విద్య అందరికీ సమాన అవకా శాలను కలిగించే సమ్మెలిత విధానాలపై దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్రం గా చర్చించాలని సూచించారు 2025 సంవ త్సరానికి న్యాయమైన ఆశాజనకమైన ప్రపంచంలో యువత కోరుకునే కుటుం బాలను సృష్టించడానికి వారిని శక్తివంతం చేయడం, ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యక రమైన సమయం మరియు అంతరం అనే ఇతివృత్త%శీ%తో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుండి ర్యాలీని నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర తెలిపారు.. ఈ సంవ త్సరం యువతకు కుటుంబ నియంత్రణ గురించి సమా చారంతో కూడిన నిర్ణయా లు తీసుకోవడానికి దృష్టి కేంద్రీక రించాలన్నారు అవసరమైన సాధనాలు, సమాచారం వనరులను అందించడంపై స్థిరమైన సమ్మిళిత భవిష్యత్తును నిర్మించడంలో కీలకమైన పునరుత్పత్తి ఎంపికలలో స్వేచ్ఛ, భద్రత గౌరవాన్ని నిర్ధారించ డానికి ప్రపంచ వ్యాప్త ప్రయ త్నాలను ఈ థీమ్ నొక్కి చెబు తుంద న్నారు. జనాభా దినోత్స వం జనాభా ధోరణులు పర్యా వరణం, ఆర్థిక వ్యవస్థ సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో ప్రజలకు అవగా హన పెంపొందించాలన్నారు. వాతా వరణం, ఆహార సరఫరా, నీటి వనరులు, గృహనిర్మాణం మరియు మౌలిక సదు పాయా లపై అధిక జనాభా ప్రభావాన్ని హైలైట్ చేయాలన్నారు . కుటుంబ నియంత్రణ మరియు పునరుత్పత్తి ఆరోగ్య సేవలను పొంద డాన్ని ప్రోత్సహించడం. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ ద్వారా లింగ సమానత్వానికి మద్దతు ఇవ్వడం వంటి చర్చలు నిర్వహించామన్నారు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్స హించడం పట్టణ ప్రణాళి కను మెరుగు పరచడం.బాధ్యతాయుతమైన జనా భా విధానాలు సామాజిక



సంక్షేమ సంస్కరణలను ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వా లను ఈ దినోత్సవం ప్రేరేపించి గుర్తు చేస్తుంద న్నారు.భవిష్యత్ తరాలకు జీవన నాణ్యతను నిర్ధారిస్తూ వృద్ధిని బాధ్యతా యుతంగా ఎలా నిర్వహిం చాలనే దాని గురించి ప్రపంచవ్యాప్త సంభాషణ తూ కూడిన ప్రసంగాలు నిర్వహిం చడం జరిగిందన్నారు ముఖ్యంగా యువతను శక్తివంతం చేయడం వనరులు జనాభాను బేరీజు వేస్తూ జనాభా సమతుల్య తను పాటించే సమిష్టి భాగ స్వా మ్యాన్ని ఈ దినోత్సవం గుర్తు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్వో భరత్ లక్ష్మి, డి ఐ ఓ . సత్యనారాయణ ఐసిడిఎస్ పిడి శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కూటమి నాయకుల్ని అభినందించిన ఎమ్మెల్యే

కొత్తపేట జులై 11. విశ్వం వాయిస్ న్యూస్.నారా లోకేష్ పిలుపుతో పేరెంట్స్, టీచర్స్ కలయిక వారితో పాలు పంచుకున్న ఎమ్మెల్యేలు ప్రతినిధులు రికార్డు స్థాయిలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమంలో పలుచోట్ల పాల్గొన్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపుతో రాష్ట్రంలో తల్లితండ్రులు ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం రికార్డు స్థాయిలో జరిగింది.దేశంలోనే ఇంత మంది తల్లిదండ్రులతో ఒకేరోజు కార్యక్రమం నిర్వహించటం ఇదే మొదటిసారి.నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ వస్తున్నారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ప్రైవేటు సంస్థలకు దీటుగా విద్యను అందిస్తున్నారు.ప్రభుత్వ విద్యాలయాల్లో పిల్లలు చదివించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరుతున్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు టీచర్స్ పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి అని భావించి మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా ఘనంగా నిర్వహించారు.దప్రతి పాఠశాల కళాశాల నందు పేరెంట్స్ టీచర్స్ కలయికతో పండగ వాతావరణం నెలకొంది. ఆహ్లాదకర వాతావరణంలో పేరెంట్స్ కొంత సమయం గడపగలిగారు. వారి పిల్లల చదువుల పై టీచర్స్ తో ముచ్చటించారు.విద్యను ప్రోత్సహించడంలో భాగంగా ఇటీవల తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి తల్లులు ఖాతాలో సొమ్మును జమ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అధిగమించి ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఈ పథకం అమలు చేయటం విద్య పట్ల కూటమి ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ కనబడుతుంది. అర్హత ఉండి వివిధ కారణాలవల్ల జమ కానీ వారికి పూర్తిస్థాయిలో తల్లికి వందనం అమలు చేశారు. అందరికీ డబ్బులు జమ కావడం పట్ల తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు




సత్యానందరావు పలుచోట్ల పాల్గొన్నారు. తల్లిదండ్రులు టీచర్స్ తో ముచ్చటించారు. పాఠశాల కళాశాల కు సంబంధించి ఏ లోటుపాట్లు ఉన్న అవసరం ఏర్పడిన తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతినిధులుగా కూటమి నాయకులు శ్రీను గుబ్బల మూర్తి వాసంశెట్టి సత్యనారాయణ బూసి వెంకటరామన్ తదితరులు వారి వారి పాఠశాల వద్ద పాల్గొనడం

# విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణి

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-**కాపవరం గ్రామంలో హైస్కూల్ నందు ఇతర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఉచితంగా సైకిల్లు ఎంపీటీసీ రెడ్నం సతీష్ సహాయం చేశారు.ఉచిత సైకిల్ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని చేతులు మీదుగా విద్యార్థి,విద్యార్థులకు సైకిల్ అందించడం జరిగింది.ఇందులో వెల్ల గ్రామం నుంచి కాశి అక్షయ,సూర్యతేజ, కందులపాలెం గ్రామం నుంచి కడలి కావ్య, విద్యార్థులకు రెండో విడతగా మొత్తం 6 సైకిల్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని మాట్లాడుతూ ఎంపీటీసీ రెడ్నం సతీష్ ఇతర గ్రామాల నుండి వచ్చే వారికి సైకిల్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా తన ఎంపీటీసీ పరిధిలో ఉన్న తాడిపల్లి గ్రామం నుండి 6 వ తరగతి చదువుతున్న పితాని ఆక్షిత, మాచవరపు శంకరి నాగ నిత్య తల్లితండ్రుల అభిప్రాయం ప్రకారం ఆటో మీద ఉచితంగా తీసుకుని రావడం ఆయన సేవాతత్పరతకు నిదర్శనమని కొనియాడారు. వీరే కాకుండా ఎప్పుడైనా ఇతర గ్రామాల నుండి ఎంత మంది విద్యార్థులు కాపవరం హైస్కూల్ నందు జాయిన్ అయిన వారందరికీ ఉచితంగా సైకిల్ పంపిణీ చేస్తానన్న మాట తన గ్రామంలో ఉన్న హైస్కూలు అభివృద్ధి చేయుటకు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్నం సతీష్, గ్రామ సర్పంచ్ యనమదల మంగాదేవి, విద్యా కమిటీ చైర్మన్ గీసాల వీర వెంకట రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రఘు, హెల్త్ అసిస్టెంట్ దివ్య, ప్రధానోపాధ్యాయులు ముమ్మిడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు వాసంశెట్టి వెంకట రమణ, స్కూల్ మాజీ చైర్మన్ ప్రస్తుత గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మత్తి లక్ష్మీ మణిమాల,



విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంట కాలువపై ఆక్రమణలు పరిశీలించిన ఆర్డీఓ



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-**రామచంద్రాపురం మండలం,ద్రాక్షారం గ్రామంలో గల సుమారు 250 ఎకరాలకు సాగునీటి నీ అందించే సుమారు 1.6 కి.మీ గల సప్త గోదావరి పంట కాలువ పై గల ఆక్రమణలు గురించి రామచంద్రాపురం రెవెన్యూ డివిజన్ అధికారి అఖిల,ఇరిగేషన్ అధికారులు,పంచాయతీ అధికారులు మరియు తహశీల్దార్ కలిసి సంబధిత రైతులుతో ఆక్రమణల నిర్మూలనకు మరియు తొలగించుటకు చర్యలు చెప్పడతామని తెలిపారు.

## గంధం వెంకటేశ్వరరావుకి అభినందనలు తెలిపిన వక్కలంక బుల్లియ్య

**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్**



అంబాజీపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ముక్కామల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంధం వెంకటేశ్వరరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్కలంక బుల్లియ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో గంధం వెంకటేశ్వరరావు సుదీర్ఘకాలం పార్టీకి సేవలు చేశారని అన్నారు. కష్టపడి పని చేసే వారిని పార్టీ గుర్తిస్తుందని అన్నారు. గంధం వెంకటేశ్వరరావుకి రాబోయే రోజులలో మరిన్ని పదవులు రావాలని ఆకాంక్షించారు.


## నేడు పలు గ్రామాల్లో పర్యటించనున్న ఎమ్మెల్యే వేగుళ్ల...

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్బీ**



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు రాయవరం మండలం లోని పలు గ్రామాలను పర్యటించనున్నారు, ఈ క్రమంలో ఉదయం 8.30 గంటలకు చెల్లూరు,9:30 గంటలకు కూర్మాపురం,10:30 గంటలకు కురకాళ్ళపల్లి,11:30 గంటలకు వెంటూరు గ్రామాలలో పర్యటించనున్నారని, గ్రామ ప్రజలు, కార్యకర్తలు గమనించి కార్యక్రమాల్లో పాల్గొనాలని, శుక్రవారం కార్యాలయం నుండి వెలువడిన ప్రకటన ద్వారా తెలిపారు.

## వ్యాసుని పుట్టినరోజును గురుపౌర్ణమి, గురువుల స్ఠానం ఉన్నతం పాలూరి



**కొత్తపేట జులై 11. విశ్వం వాయిస్ న్యూస్.** భారతీయజనతాపార్టీ కొత్తపేట మండల అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సంధర్వంగా గురువులకు సన్మాన కార్యక్రమంఘనంగా నిర్వహించారు.కొత్తపేట శిల్పాశ్రమంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోనే శిల్పిగా పేరుగాంచిన వడయార్న్ సన్మానించారు వడయార్ మాట్లాడుతూ గురుపౌర్ణమి దేశవ్యాప్తంగా ఎంత వైభవంగా జరుపుకుంటారు వ్యాసుని పుట్టినరోజును గురుపౌర్ణమిగా జరుపుకుంటారు కాబట్టి వ్యాసపూర్ణమని కూడా అంటారు అజ్ఞానమనే చీకటితో అంధులైన వారిని జ్ఞానం అనే అంజనానిచ్చి కళ్ళు తెరిపించే నడిపించే గురువుకి నమస్కారం, మన జీవితంలో వెలుగులు నింపే గురువులకు నా కృతజ్ఞతలు గురువు లేని జ్ఞానం లేదు జ్ఞానం లేని ఆత్మ లేదు ధ్యానం జ్ఞానం సహనం కర్మ అన్ని గురువే ప్రసాదించినవి గురు పౌర్ణమి పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు గురువులను సత్కరించడం చాలా ఆనందదాయకమని పాలూరి అన్నారు. సన్మానగ్రహీతులు ప్రముఖ శిల్పి రాజకుమార్ వడియార్,ఖండవల్లి అంజిబాబు వారాహి మాత శివాజీ,బిజెపి నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం కొమరాజులంక రిటైర్డ్ ఈవో కృష్ణ మనోహర్ గురువులుగా వీరికి చిరుసత్కారాలు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు గొల్కోటి వెంకటేశ్వరరావు,మద్దిన శెట్టి శ్రీనివాసరావు,బి భమిడిపాటి లక్ష్మీనారాయణ, రుద్రరాజు ప్రసాద్ రాజు,పాలాటి మాధవస్వామి.అన్యం సత్యనారాయణ,మరియు జనసేన నాయకులు.వీధి జానకిరామ్.చింతపల్లి వాసు.పిల్ల సతీష్.స్థానికులు పాల్గొన్నారు.అనంతరం భారతమాత కి జై సనాతన ధర్మం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

# బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను అమలపరచి నామినేటెడ్ పదవులన్నీ పూర్తి చేయాలి

బొక్కా ప్రసాద్

కొత్తపేట జులై 11. విశ్వం వాయిస్ న్యూస్.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సుపరిపాలన పరంగా మంచి పేరును తెచ్చుకుంటోంది. ప్రభుత్వ కార్యకలాపాలకు మద్దతుగా వివిధ కార్పొరేషన్ల నామినేటెడ్ పదవులను చాలా వరకు భర్తీ చేశారు. అయితే, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో గ్రామ మరియు పట్టణ స్థాయిలో దేవాలయ, మార్కెట్ యార్డ్, సొసైటీ, బ్యాంకులు, హాస్పిటల్స్‌కి సంబంధించిన పదవులు ఖాళీగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆశావాహుల్లో ఉత్కంఠ పెరుగుతోంది.దప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న నేటికి నామినేటెడ్ పదవుల్లో జాప్యం జరుగుతుండటంతో, టీడీపీ క్యాడర్‌లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత వైసీపీ పాలనలో చోటుచేసుకున్న అరాచకాలకు నిరసనగా ఆనాడు టీడీపీ పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరించిన విషయం తెలిసిందే. దాంతో చాలా నియోజకవర్గాల్లో టీడీపీ గెలిచే స్థానాల్లో కూడా పోటీ బహిస్కరించడంతో తెలుగు తమ్ముళ్ళు ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులకు దూరమయ్యారు. ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పీటీసీ లుగా ఉన్నవారంతా వైసీపీ వారే.నేటి కూటమి ప్రభుత్వంలో కూడా అప్పట్లో గెలిచిన వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులే గ్రామస్థాయిలో ప్రభావం చూపిస్తున్నారు. దీంతో తెలుగుతమ్ముళ్ళలో నిరాశ నెలకొంది. ఆనాటి వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ పార్టీ కార్యకర్తలు పై పెట్టిన అక్రమ కేసులుతో, ఇబ్బంది పడ్డ తెలుగు తమ్ముళ్ళు సమయం కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. ఒక పక్క స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను గత వైసీపీ ప్రభుత్వం 24 శాతానికి కుదించింది. బీసీలకు రాజకీయంగా నష్టం కలిగించింది. ఈ పరిణామాల నేపథ్యంలో బీసీ సామాజిక వర్గాల నేతలు నామినేటెడ్ పదవులపై తీవ్ర ఆశలు పెట్టుకున్నారు. కానీ, పదవుల నియామకంలో ఆలస్యం కారణంగా వారిలో అసంతృప్తి నెలకొంటుంది. ఇక యువత విషయానికి వస్తే ఆనాటి వైసీపీ అరాచకాలను తట్టుకుని "తెలుగుదేశం పార్టీని ప్రతిపక్షం నుంచి అధికారంలోకి తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించింది. అయినప్పటికీ, నామినేటెడ్ పదవుల్లో యువతకు తగిన స్థానం దక్కలేదు అనేది వాస్తవం.కేవలం యువత ప్రచార కార్యక్రమాలకు మాత్రమే పరిమితం అయ్యారు. కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీల కీలక నేతలకు నామినేటెడ్ పదవుల కేటాయింపు వల్ల సమయం ఆలస్యం అవ్వుతున్నప్పటికీ ఇప్పటికే చాలామంది యువత,కార్యకర్తలు,భవిష్యత్ రాజకీయ ఆశావహులు ఆశగా నామినేటెడ్ పదవులు కోసం ఎదురుచూస్తున్నారు. అందువల్ల మిగిలిన నామినేటెడ్ పదవుల ప్రక్రియను పారదర్శకంగా, సామాజిక న్యాయం పాటించేలా



త్వరగా పూర్తి చేయడం ద్వారా పార్టీకి అంకితభావంతో పనిచేసిన క్యాడర్‌కు నూతనోత్సాహం కలుగుతుందని పార్టీకి మరింత బలం చేకూరుతుందని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు బొక్కా ప్రసాద్ ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సమస్యలు తెలుసుకునేందుకు డయల్ యువర్ ఈవో కార్యక్రమము భక్తుల ఆనందమే మొదటి ప్రాధాన్యత

**కొత్తపేట ఆత్రేయపురం జూలై 11.** విశ్వం వాయిస్ న్యూస్.ఫోన్ కాల్స్ ద్వారా భక్తుల సలహాలు పాటిస్తూ సమస్యల పరిష్కారం డయల్ యువర్ ఈవోలో నల్లం సూర్య చక్రధరరావుదకోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతమైన దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.ఈ క్రమంలో భక్తుల సూచనలను, సలహాలను తీసుకునేందుకు, వారి సమస్యలు తెలుసుకునేందుకు డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫోన్ ద్వారా స్వామి వారి ఆలయంలో లభిస్తున్న సౌకర్యాల పట్ల పలువురు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. మరికొందరు కొన్ని సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 30 నుండి 40 ఫోన్ కాల్స్ వచ్చాయి. హైదరాబాద్, తాడేపల్లిగూడెం నుంచి ఫోన్ చేసిన భక్తులు పార్కింగ్ ప్రదేశంలో ఎదురవుతున్న సమస్యలను ఈవో దృష్టికి తీసుకురాగా సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. శనివారం రోజు వచ్చే భక్తులకు అరిటాకులో భోజనం పెట్టాలని భక్తులు కోరారు. ఈ అంశంపై డిప్యూటీ కమిషనర్ సమాధానం ఇస్తూ ప్రతి శనివారం 20 వేల నుండి 25 వేల మందికి అన్నదాన సత్రం ద్వారా భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ప్లేట్లలో భోజనం అందించడం తాత్కాలికమే అని, వకుళమాత అన్నదాన భవనం నిర్మాణం పూర్తి కాగానే భోజనం బల్లలు ఏర్పాటు చేస్తామని,అందులో ఒకేసారి 3,500 మంది కూర్చొని భోజనం విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.అప్పుడు భక్తులకు పూర్తిగా అరటిఆకులో అన్న ప్రసాదం పెట్టేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నా వారికి ఏ విధమైన ఇబ్బంది కలగకుండా దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వచ్చే ప్రతి భక్తుడు స్వామివారిని కనులారా దర్శించి, సంతృప్తి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఫ్లైఓవర్ ఏర్పాటు చేశామని ఈవో తెలిపారు. క్యూలైన్లో మంచినీటి సదుపాయం చిన్నపిల్లలకు బిస్కెట్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఆలయంలోపల అదనపు



క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డయల్ యువర్ ఈవో ద్వారా గాని లేదా నేరుగా గాని స్వామి వారి భక్తులు తెలియజేసే సమస్యలకు, ఇబ్బందులకు పరిష్కారం చూపడంతో పాటుగా వారి యొక్క అమూల్యమైన సలహాలను తీసుకుంటామని చెప్పారు. ఆలయం లోపల సెక్యూరిటీ సిబ్బందిని పెంచడం గురించి భక్తులు అందించిన సలహాను పాటిస్తామన్నారు. ప్రతీ శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేశారు.

# ఎస్సీ బీసీ సంక్షేమ వసతి గృహాల అంశం పై సమీక్షించిన కలెక్టర్

**అమలాపురం ,, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 11:** సాంఘిక వెనుకబడిన తరగ తుల సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తీరును అన్ని విధాలుగా మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవా రం స్థానిక కలెక్టరేట్ నందు ఎస్సీ బీసీ సంక్షేమ అధికారు లు సంక్షేమ వసతి గృహ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్సీ బీసీ సంక్షేమ వసతి గృహాలు గురుకులాలలో మరమ్మ త్తులను, వసతులు కల్పన అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్ను ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ల ద్వారా 72 మరు గుదొడ్లను నిర్మించడం జరు గుతుందన్నారు. రుతుపవ నాలు సీజన్లో ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా త్రాగునీరు, పరిశుభ్రత అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నారు. సంక్షేమ వసతి గృహాలలో బాల బాలికలు అనారోగ్యాలు పాలైతే అందుకు సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పరిశుభ్రత అనేది చాలా సెన్సి టివ్గా నిర్వహించాలని లేనిపక్షం లో వ్యాధులు ప్రభలే అవకాశం ప్రస్తుత సీజన్లో ఎక్కువగా ఉం టుందన్నారు. ఎస్సీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో ఖాళీలను నింపుతూ పూర్తి స్థాయిలో

**మరమ్మత్తు లు,వసతుల కల్పనపై అధికారులకు ఆదేశాలు**

నిర్వహించే విధంగా ఐదు కిలోమీటర్లు పైబడి రోజు బస్సులో ప్రయా ణిస్తున్న బాల బాలికలను గుర్తించి ఆయా వసతి గృహా లలో చేర్పించే ఏర్పాట్లు చేయా లన్నారు. ఐసిఐసిఐ పూ డెన్షియల్ ఇన్సూరెన్స్ ద్వారా జిల్లాలో వసతి గృహాలకు అనుబంధంగా మ్యాపింగ్ చేస్తూ 31 ఎం ప్యానల్ ఆసుపత్రులను ఏర్పా టు చేయడం జరిగిందని అనారోగ్య పరిస్థితుల్లో వెంటనే ఇన్సూరెన్స్ కంపెనీవారిని సంప్రదించి అంబులెన్స్ లో సహా వైద్య సేవలను ఉచితంగా పొం దాలని సూచించారు. ఇన్సూ రెన్స్ విభాగం వారు రవాణా మేజర్ శస్త్ర చికిత్స, ఔషధాలు సరఫరా, మూడు రోజులు వసతి వంటివి చెందిన ఒక విద్యార్థికి కిమ్స్ ఆస్పత్రిలో ఇన్సూ రెన్స్ ద్వారా వైద్య సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. కాట్రేనికోన అమ లాపురం సంక్షేమ వసతి గృహాలలో ఆర్వో ప్లాంట్లు మరమ్మత్తులను ఆర్డబ్ల్యూఎస్ విభాగం ద్వారా నిర్వహించు కోవా లని వసతి గృహ సంక్షేమ అధికారులకు ఆయన సూచిం చారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా సంక్షేమ వసతి గృహా లలో మర మ్మత్తు వసతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. గత ఏడు



మాసాల క్రితం సంక్షేమ వసతి గృహాల పర్యవేక్ష ణకు ఇంజనీర్లను నియ మిం చడం జరిగిందని వారు ప్రతి నెల వసతి గృహానికి సందర్శించి తనిఖీ నివేదిక సమర్పిస్తార న్నారు. వారి దృష్టికి సమస్య లను తీసుకుని వస్తే పరి ష్కారానికి చర్యలు తీసు కుంటామన్నారు. ప్రతి నెల వసతి గృహ సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు బాల బాలికల ఆరోగ్య స్థితిగ తులను పరిశీలిస్తారని ఆయన స్పష్టం చేశారు. బాల బాలికలు వృద్ధి రేటును పర్యవేక్షిస్తార న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్, విద్య సంక్షేమ ఇంజనీరింగ్ విభాగ డివిజనల్ ఇంజనీర్ సుబ్బరాజు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొ న్నారు.

# బూత్ లెవెల్ అధికారుల శిక్షణా కార్యక్రమం

కపిలేశ్వరపురం మండలం...

**విశ్వం వాయిస్ న్యూస్...** బూత్ లెవెల్ అధికారుల జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా కపిలేశ్వరపురం శ్రీ సర్వరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండపేట అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలక్టర్ పి. కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బూత్ లెవెల్ అధికారి న్యూఢిల్లీ వెళ్ళి శిక్షణ పొంది వచ్చిన ఏడిద వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నాగం నాగ శివ కార్యక్రమంలో కపిలేశ్వరపురం తహసిల్దార్ జి.శ్రీనివాస్ మండపేట సహాయ ఓటరు నమోదు అధికారి ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఎ. మెహర్ బాబా ,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది,166 నుండి 210 వరకూ ఉన్న పోలింగ్ స్టేషన్ లకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## వకుళమాత అన్నదానం భవన నిర్మాణానికి విరాళం



కొత్తపేట ఆత్రేయపురం జూలై 11. విశ్వం వాయిస్ న్యూస్. కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నకుదరావులపాలెం మండలం, గ్రామ వాస్తవ్యులు కంకటాల సూర్యనారయణ,భారతి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 1,000,00 /- రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వకుళమాత అన్నదానం భవన నిర్మాణానికి విరాళంగా సమర్పించినారు అని డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి నల్లం చక్రధర్ రావు తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

భట్టిప్రోలుజి



**భట్టిప్రోలు విశ్వం వాయిస్ న్యూస్** భట్టిప్రోలు మండలం వెళ్ళటూరు యూనిట్ లో చింతమోటు గ్రామంలో చందోలు సుశీల ఎన్ పి ఎం షాప్ ను ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ నీలం ప్రకాష్ కుమార్,ఎన్ ఎఫ్ ఏ లక్ష్మి ప్రసన్న సందర్శించడం జరిగింది.ఐ సి ఆర్ పి ఎస్ చందోలు సుశీల మినీ ఎన్ పి ఎం షాపు నందు అజ్ఞాస్త్రం, కోడిగుడ్డు నిమ్మరసం, ఫ్రూట్ లిక్విడ్ తయారు చేయడం జరిగింది ఎన్ ఎఫ్ ఏ లక్ష్మీ ప్రసన్న అక్కడ వున్న మహిళా రైతులతో మాట్లాడుతూ సుశీల షాప్ లో ప్రకృతి సిద్ధమైనటువంటి కాషాయలను గ్రోత్ ప్రమోటర్స్ ను తయారు చేయడం జరిగింది.ఇవి గ్రామంలో ఉన్నటువంటి రైతులు అందరు కూడ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు ఎం టీ నీలం ప్రకాష్ మాట్లాడుతూ అందరు కూడ ప్రకృతి సిద్ధమైనటువంటి పంటలు పండించి తినడం ద్వారా అందరు ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేయడం జరిగింది.తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం పొందవచ్చు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.వెల్లటూరు యూనిట్ ఇంచార్జి.సునీత, ఎన్ ఎఫ్ ఏ లక్ష్మి ప్రసన్న ఐ సి ఆర్ పి లు చందోలు సుశీల పరిస ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల శిథిల భవనాలను పరిశీలించిన ఆర్డీవో శ్రీకర్



**ఆలమూరు (విశ్వం వాయిస్ న్యూస్):** మండల కేంద్రమైన ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిల భవనాలను కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ శుక్రవారం పరిశీలించారు. కళాశాలలో కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రిన్సిపల్ రూమ్,తరగతి గదులను ఆసాంతం పరిశీలించారు. కళాశాల స్థితిపై ఎమ్మార్వో కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో రాజు, కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కళాశాల స్థితిగతులను పరిశీలించడం జరిగిందని, సదరు అంశాలన్నీ కలెక్టర్ కు నివేదిక రూపంలో అందజేయనున్నట్లు తెలిపారు.

## ఎమ్ ఎస్ ఆర్ మాతృమూర్తికి నివాళులర్పించిన జగ్గిరెడ్డి



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడపాటి శ్రీనివాస్ రెడ్డి ని మాతృవియోగంతో బాధపడుతున్నందున పరామర్శించి వారి మాతృమూర్తికి నివాళులర్పించిన కొత్తపేట మాజీ శాసనసభ్యులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి మరియు వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు.

## మెగా పేరెంట్స్ మీటింగ్లో పాల్గొన్న పుక్కాల శ్రీనివాస్




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో మెగా పేరెంట్స్ మీటింగ్ కు మండల టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుక్కాల శ్రీనివాస్ హాజరయ్యారు. విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని శ్రీనివాస్ తెలియజేశారు.

# ఓఎన్జీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా పక్వాడా నినాదంతో వాక్ తాన్

**క్లీన్ ఇండియా మహాత్మా గాంధీ కల..**

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.. మనందరి బాధ్యత...**

**ప్రజాస్థలాలను పరిశుభ్రంగా ఉంచి పౌరులందరూ ఐక్యంగా ఉండి కాపాడుకుందాం**

**ఓఎన్జీసీ రాజమండ్రి అసెట్ మేనేజర్ శాంతనూ దాస్ పిలుపు.**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రిలో ఓఎన్జీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా పక్వాడా నినాదంతో వాక్ తాన్ కార్యక్రమాన్ని రాజమండ్రి స్థానిక కంబాలచెరువు నుంచి పుష్కర్ ఘాట్ వరకూ స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీనీ ఓఎన్జీసీ రాజమండ్రి అసెట్ మేనేజర్ శాంతనూ దాస్ జెండా జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల తో మాట్లాడుతూతో స్వచ్ఛతా పక్వాడా ప్రజలందరికీ బాధ్యత, క్లీన్ ఇండియా మహాత్మా గాంధీ కల..జూలై ఒకటి నుంచి భారత ప్రభుత్వం 15 రోజులపాటు స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తుంది.. భారత ప్రభుత్వ ఆదేశాలతో ఓఎన్జీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం,చెత్త వేయడం మరియు ఘన వ్యర్థాల నిర్వహణ లో పెరుగుతున్న సవాళ్లపై ఆందోళన వ్యక్తం చేస్తూ,ప్రజా స్థలాలను కాపాడుకోవడంలో పౌరులందరూ ఐక్యంగా ఉండాలని, ఓఎన్జిసి కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంతర్వేదిలో మొక్కలు పంపిణీ చేసాము. గ్రామాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, స్వచ్ఛతాపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం.. ఉద్యోగులు,విద్యార్థులు మరియు నివాసితులను పరిశుభ్రత సంస్కృతిని ప్రోత్సహించడానికి చురుకుగా నిమగ్నం అవ్వాలి,ఈ ప్రచారంలో పరిశుభ్రత, పారిశుధ్యం,పర్యావరణ స్పృహను ప్రోత్సహించడం లక్ష్యంగా అనేక చేపడుతూ.. బాధ్యతాయుతమైన కార్పొరేట్ సంస్థగా మా పాత్రను పోషిస్తున్నాం అని అన్నారు. ఈ ర్యాలీలో ఓఎన్జిసి ఉద్యోగులు, ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు,300 మంది ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# డ్వాక్రా సొమ్ము స్వాహా చేసిన పరమట శారద

**ప్రెసిడెంట్ పరమట శారదపై చర్యలు తీసుకోవాలని సమనస ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ మరియు తాలూకా ఎస్సై లకు కంప్లైంట్ చేసిన డ్వాక్రా మహిళలు**

**అమలాపురం రూరల్ విశ్వం వాయిస్ న్యూస్ జూలై 11** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన గౌతమ్ మహిళా శక్తి సంఘం ప్రెసిడెంట్ అయిన పరమట శారద అనే మహిళ గ్రూప్ సభ్యులు అప్పు పొదుపు కట్టమని ఇచ్చినటువంటి డబ్బులను సుమారు ఒకలక్ష 76వేల రూపాయలు అవినీతికి పాల్పడిందని వాటిని చెల్లించమని అడిగితే మీకు దిక్కున కాడ చెప్పుకోండి కట్టేది లేదని గ్రూపు మహిళలపై తిరగబడటంతో గతి లేని స్దితిలో ఈరోజు స్థానిక ఎస్బిఐ మేనేజర్ మరియు అమలాపురం తాలూకా స్టేషన్ ఎస్ఐలకు డ్వాక్రా మహిళలు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం సమనసఎస్బిఐ బ్యాంకులో తొమ్మిది మంది సభ్యులు గాను ఒక్కొక్కరికి 65 వేల రూపాయలు లోను మంజూరు చేశారని వాటిని సభ్యులంతా ప్రతినెల అప్పు 2000 రూపాయలు పొదుపు 100 రూపాయలు చోప్పున కడుతున్నారని కొందరు సభ్యులు రెండు మూడు నెలలకు ఒకసారి కట్టేవారని అమౌంట్ ని ప్రెసిడెంటు అయిన పరమట శారద కి చెల్లించడం జరిగిందని ఆమె బ్యాంకులో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వాడుకుందని పుస్తకాలు చూపిచమని అడిగినా చూపించకుండా తాత్సారం చేసేదని దీంతో గ్రూప్ సభ్యులంతా బ్యాంకుకు వెళ్లి చెక్ చేయించగా 2024 అక్టోబర్ నెలలో సుమారు 1, 76 వేల రూపాయలు బ్యాంకులో జమ చేయలేదని తేలిందని వాటిని చెల్లించాలని 2024 అక్టోబర్ నుండి కోరుతున్నప్పటికీ కూడా చెల్లించకుండా మహిళలపై వన్నే చింతలపూడి గ్రామ సర్పంచ్ గారి సమక్షంలో పలుమార్లు తగువు పెట్టినప్పటికీ కట్టకుండా గ్రూపు సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు సభ్యులు కట్టినటువంటి అప్పు వివరాలు పరిశీలించగా సుమారు 1, 76 వేల రూపాయలు వాడుకున్నట్టు నిర్ధారణలో తేలిందని గ్రామ సర్పంచ్ సమక్షంలో పలుమార్లు తగు పెట్టగా లక్ష రూపాయలు చెల్లించిందని 2024 అక్టోబర్ నాటి నుండి బ్యాంకు వడ్డీతో సహా అప్పు చెల్లిస్తానని గ్రూపు సభ్యులకు భార్యాభర్తలిద్దరూ పరమట శారద బాలరాజు రాతపూర్వకంగా రాసి ఇచ్చారని కానీ నేటికీ చెల్లించకుండా అడుగుతున్న మహిళలపై దుర్భాషలాడి మీకు దిక్కున కాడ చెప్పుకోండి అని అనడంతో సంవత్సరం కాలం ఎదురుచూసినటువంటి మహిళలు నేడు బ్యాంక్ మేనేజర్ మరియు తాలూకా ఎస్ఐ గార్లకు కంప్లైంట్ చేశారని తమకు న్యాయం చేయాలని మరమట శారద వల్ల పోలీసులు బ్యాంకు వారు కలగజేసుకొని తగు న్యాయం చేయాలని వారు ఒక ప్రకటనలో కోరారు ఈ ప్రకటన ఇచ్చినవారిలో గ్రూపు సభ్యులు గ్రూపు సెక్రటరీ బిరుదుగంటి వెంకాయమ్మ గ్రూపు సభ్యులు కారెంసత్యవతి పరమట రామలక్ష్మి చుట్టుగుళ్ళ కనకదుర్గ చుట్టుగుళ్ళ మరియమ్మ తదితరులు ఉన్నారు

# డ్రెడ్జింగ్ బోట్లతో అనధికార ఇసుక తవ్వకాలు

**అక్రమంగా ఇసుక తవ్వకాలు పాల్పడిన డ్రెడ్జింగ్ బోటులు స్వాధీనం**

**జలవనరుల శాఖ (ఎ.జి.ఎల్.బి.) సెక్షన్ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు,సంయుక్త తనిఖీలు**

**హైకోర్టు వారి ఉత్తర్వులు సైతం ఉల్లంఘన**

**డ్రెడ్జింగ్ బోట్ల ను వదిలి పారిపోయిన వ్యక్తులు**

**అనధికార ఇసుక కార్యకలాపాలు**

**15టన్నుల కొద్ది అక్రమ ఇసుక గుట్టలు గుర్తింపు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్బీ** తూర్పుగోదావరి జిల్లా డిఎల్ఎస్సీ వారి ఆదేశాల మేరకు ఏ జి ఎల్ బి వద్ద గల డీసిల్టేషన్ రీచ్ లు ధవలేశ్వరం 3.65 మరియు 5.7, రాజమహేంద్రవరం అర్బన్ (కోటిలింగాల) 11.900 మరియు కాతేరు 12.70 ర్యాంపుల వద్ద జిల్లా గనులు అండ్ భూగర్భ శాఖ వారి కార్యాలయ సిబ్బంది, తాహసిల్దార్, రాజమహేంద్రవరం రూరల్ వారి కార్యాలయ సిబ్బంది, స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి, జలవనరుల శాఖ (ఎ.జి.ఎల్.బి.) సెక్షన్ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు సాధారణ సంయుక్త తనిఖీ నిర్వహించినారు. 1.ధవలేశ్వరం 3.65 మరియు 5.7 డీసిల్టేషన్ రీచ్ లు ది 8.07.2025న సాధారణ సంయుక్త తనిఖీ లో భాగంగా ఏ జి ఎల్ బి వద్దగల డీసిల్టేషన్ రీచ్ లు ధవలేశ్వరం 3.65 మరియు 5.7 వద్ద పరిశీలిస్తుండగా ఏ జి ఎల్ బి ఏటుగట్టు వద్ద వాటర్ ట్యాంక్ సమీపంలో ఉత్తరం వైపు రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో ఇసుక రవాణా చేస్తున్న డ్రెడ్జింగ్ బోట్లను గమనించడం జరిగినది. సంయుక్త తనిఖీ సమయంలో శ్రీలలితాదేవి పేరుతో గల డ్రెడ్జింగ్ బోటు నందు ఇద్దరు వ్యక్తులను గమనించడమైనది. తదుపరి 4 డ్రెడ్జింగ్ బోట్ల లో గల వ్యక్తులు అధికారుల రాకను గమనించి డ్రెడ్జింగ్ బోట్ల ను వదిలి పారిపోయినారు తనిఖీ సమయమున గుర్తించిన ఐదు బోట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1.శ్రీ లలితా దేవి డ్రెడ్జింగ్ బోటు నందు శ్రీ గంటసాల యేసు రాజు సన్నాఫ్ సహదేవరాజు బి. యన్ పేట ఆగడాల లంక భీమడోలు మండలం ఏలూరు అనువారు ఆపరేటర్ గా పనిచేస్తున్నట్లు మరియు బాలే కోటి రామ్మూర్తి సన్నాఫ్ మోహన్ రావు బీఎంపేట ఆగడాలంక భీమడోలు మండలం ఏలూరు హెల్పర్ గా పనిచేస్తూ ఇసుక డ్రెడ్జింగ్ బోటు ద్వారా త్రవ్వి తరలిస్తున్నట్లు తెలియ వచ్చింది. 2. శ్రీ లక్ష్మీ గణపతి వీరభద్రయ్య పేరుగల డ్రెడ్జింగ్ బోటు 3. శ్రీ లక్ష్మీ గణపతి డ్రెడ్జింగ్ బోటు 4. సద్గురు శ్రీ సాయినాథ సాత్విక్ డ్రెడ్జింగ్ బోటు 5. శ్రీలక్ష్మి డ్రెడ్జింగ్ బోటు శ్రీ ఘంటసాల యేసురాజు ఆపరేటర్ను ప్రశ్నించగా, డ్రెడ్జింగ్ బోట్ల యజమాని వివరములు తెలియవని అధికారులకు తెలిపినారు. స్థానిక విచారణలో లలితా దేవి పేరున గల బోటు విశాఖపట్నం వాసి అయిన రాకేష్ అని వారికి చెందినదని, స్థానికంగా రాంపులో బిక్కిన రవి అనువారు పర్యవేక్షిస్తారని తెలియపరచడం అయినది. శ్రీ లక్ష్మీ పెరుగల డ్రెడ్జింగ్ బోటు ద్వారా ఇసుక రవాణా చేసుకొని వినయ్ అను వారికోసం నిర్వహిస్తున్నట్లుగా స్థానిక విచారణలో తెలియ వచ్చింది. అయితే మిగిలిన డ్రెడ్జింగ్ బోట్ల యజమానులు ఆపరేటర్ల వివరములు తెలియాల్సివుంది. పైన తెలిపిన ఐదు డ్రెడ్జింగ్ బోట్లను పరిశీలించగా, ఒక బోటు నందు సుమారు 15 టన్నుల ఇసుకను గుర్తించడమైనది, మిగిలిన 4 డ్రెడ్జింగ్ బోట్ల లో ఇసుక ఆనవాళ్లు గుర్తించడమైనది మరియు అనధికార ఇసుక కార్యకలాపాలకు పాల్గొన్నట్లుగా నిర్ధారించడమైనది. డ్రెడ్జింగ్ బోట్ల ద్వారా ఇసుక త్రవ్వి తరలించుట చట్ట విరుద్ధమైన చర్య మరియు ప్రభుత్వ ఇసుక నూతన విధానం 2024 మార్గదర్శకాలు, పర్యావరణ నిబంధనలు మరియు గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వులు ఉల్లంఘనకు పాల్పడిన కారణంగా అనధికార ఇసుక రవాణాలో పాల్గొన్న డ్రెడ్జింగ్ బోట్లను అధికారులు స్వాధీన పరచుకుని ఏజిఎల్బి ఏటిగట్టు వద్ద సీజ్ చేసి ఏ.ఈ., జల వనరుల శాఖ, ఏజీఎల్ బి సెక్షన్ గోదావరి హెడ్ వర్క్స్ వారికి తదుపరి చర్యల నిమిత్తం సంరక్షణ కొరకు తనిఖీ అధికారులు స్వాధీన పరిచి ఉన్నారు. 2. రాజమహేంద్రవరం అర్బన్ (కోటిలింగాల) 11.900 మరియు కాతేరు 12.70 డీసిల్టేషన్ రీచ్ లు: ది 11.07.2025 న సుమారు గంటలు 12.45 నిమిషాలకు సాధారణ సంయుక్త తనిఖీ లో భాగంగా ఏ జి ఎల్ బి వద్దగల డీసిల్టేషన్ రీచ్ రాజమహేంద్రవరం అర్బన్ (కోటిలింగాల) 11.900 మరియు కాతేరు 12.70 ర్యాంపుల వద్ద అధికారులు పరిశీలిస్తుండగా కాతేరు గ్రామ పరిధి లో (ఏ జి ఎల్ బి) ఏటుగట్టు వద్ద విస్కో పంపు హౌస్ ఉత్తరం వైపు గామన్ బ్రిడ్జ్ కి సుమారు 230 మీటర్ల దూరంలో ఈ క్రింద తెలిపిన డ్రెడ్జర్ మౌంటెడ్ బోట్లు మరియు 18x54 ఫీట్ సైజ్ గల మెకానైజ్డ్ బోట్లు గమనించడమైనది. 1. బోయజు రుతు పేరు గల డ్రెక్టర్ మౌంటెడ్ ఫైబర్ బోటు (18x23 ఫీట్) 2. బోయజు రుతు పేరు గల ఇసుక రవాణా చేయు బోటు 3. శ్రీ కోటేశ్వర రావు అను పేరు గల డ్రెడ్జర్ మౌంటెడ్ ఫైబర్ బోటు 4. పేరు లేని డ్రెడ్జర్ మౌంటెడ్ బోటు 5. సుబ్రహ్మణ్య ఆంజనేయ పేరు గల మెకానైజ్డ్ బోటు 6. శ్రీ శ్యామలాంబ పేరు గల మెకానైజ్డ్ బోటు 7. శ్రీ శ్యామలాంబ అండ్ శ్రీ విఘ్నేశ్వర మెకానైజ్డ్ బోటు 8. శ్రీ నిదానంపాట లక్ష్మి అమ్మవారు పేరు గల మెకానైజ్డ్ బోటు 9. పేరు లేని ఓల్డ్ డ్రెడ్జింగ్ బోటు తనిఖీ సమయంలో సదరు బోట్లను పరిశీలించగ బోట్లను ఇసుక కార్యకలపాలకు వినియోగించినట్లు తెలియపరచేటట్లు ఇసుక ఆనవాళ్ళను గుర్తించడమైనది. సదరు బోట్ల నందు అధీకృత వ్యక్తులు ఎవరు గుర్తింపబడలేదు. గోదావరి తీరములగల చెట్లకు తాళ్ళ సహాయముతో కట్టి నిలుపుదల చేసియున్నారు. జలవనరుల శాఖ వారు రాజమహేంద్రవరం అర్బన్ (కోటిలింగాల) 11.900 మరియు కాతేరు 12.70 ర్యాంపుల నందు డిసిల్టేషన్ కార్యకలాపాలు చేపట్టుటకు బోట్స్మన్ సొసైటీ వారికి మనుషుల ద్వారా త్రవ్వి బోట్ల ద్వారా తరలించుటకు అనుమతించడమైనది. డ్రెడ్జింగ్ బోట్ల ద్వారా ఇసుక త్రవ్వి తరలించుట చట్ట విరుద్ధమైన చర్య మరియు ప్రభుత్వ ఇసుక నూతన విధానం 2024 మార్గదర్శకాలు, పర్యావరణ నిబంధనలు మరియు గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వులు ఉల్లంఘనకు పాల్పడిన కారణంగా అనధికార ఇసుక రవాణాలో పాల్గొన్న డ్రెడ్జింగ్ బోట్లను అధికారులు స్వాధీన పరచుకుని ఏజిఎల్బి ఏటిగట్టు వద్ద సీజ్ చేసి ఏ ఈ, జల వనరుల శాఖ, ఏజీఎల్ బి సెక్షన్ గోదావరి హెడ్ వర్క్స్ వారికి తదుపరి చర్యల నిమిత్తం సంరక్షణ కొరకు తనిఖీ అధికారులు స్వాధీన పరుచుకున్నారు.

# ఘనంగా తలాటం సత్య జన్మదిన వేడుకలు.

**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్.** జనసేన పార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య జన్మదిన వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. స్థానిక టూటౌన్ నూకాలమ్మ అమ్మవారి కూడలి లోని ఆయన స్వగృహంలో జరిగిన వేడుకలలో రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుగ్గన బాబ్జి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. సత్య చే కేకు కోసి తినిపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి సత్య కృషి చేస్తున్నారని, సత్య మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అరిగేళ్ళశివాజీ ఆకుల శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సత్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.



## సంక్షేమాభివృద్ధిని అందిస్తున్న కూటమి ప్రభుత్వం...

మండపేట మండలం విశ్వం వాయిస్ న్యూస్... రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తూ



కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్నదని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండపేట మండలం, ఏడిద సీతానగరం, పాలతోడు, వెలతోడు, మెర్నిపాడు గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణం, అమరావతి, పోలవరం నిర్మాణం,సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలిపారు. మున్ముందు మరిన్ని ప్రజలకు ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గాప్రసాద్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో వృద్ధులకు భోజన ప్యాకెట్లు పంపిణీ...

మండపేట టౌన్...




**విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట తర్వానిపేట ఐదవ వార్డ్ కు చెందిన మందపాటి దుర్గప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మండపేట తర్వాణిపేట లో దుర్గాప్రసాద్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దుర్గ ప్రసాద్ వారి తోటి స్నేహితులు శేఖర్, గణేష్, ఆధ్వర్యంలో మండపేట నందు అనాధలకు, బాటసారిలకు బిర్యానీ భోజన ప్యాకెట్లు ఏర్పాటుచేసి పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ 7వ వార్డ్ ఇంచార్జ్ చేపల వీరబాబు,టీడీపీ 8వ వార్డ్ ఇంచార్జ్ పెందుర్తి ప్రదీప్ కుమార్ మరియు బీసెట్టి శేఖర్ ,నూకల దొరబాబు, కాసిన మురళి, కొత్తపల్లి శ్రీను, వేలుచూరి నరేంద్ర, తుమ్మ బుచ్చిబాబు, సయ్యద్ సిద్దు ,అశోక్ , బొడ్డేటి వీరబాబు ,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందకి ప్రభుత్వ పథకాలు...

మాజీ చైర్మన్ ప్రకాష్...



మండపేట టౌన్...**విశ్వం వాయిస్ న్యూస్...**రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం గా పనిచేస్తుందని మండపేట పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ అన్నారు. మండపేట 10,14వార్డు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. రాబోవు రోజుల్లో చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.వార్డులో ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని శ్రీ వర ప్రకాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉంగరాల రాంబాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు మచ్చ నాగు,10వ వార్డ్ ప్రెసిడెంట్ సబితి అనిల్, సిరంగు ఈశ్వర్రావు, శెట్టి రవికుమార్ , సాధనాల చక్రపాణి, పిట్ట రాజబాబు, బడుగు రత్నరాజు , నిమ్మలపూడి వినాయకరావు, నిమ్మలపూడి గణేష్, ముత్యాల మెహర్ సుబ్బారావు, బర్రె దుర్గాప్రసాద్, విజయేంద్ర ప్రసాద్ ,క్లస్టర్ ఇంచార్జ్ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ధనలక్ష్మి అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవం



**ఆలమూరు (విశ్వం వాయిస్ న్యూస్ ):**మండలం మండల పరిధిలో లంక గ్రామాల కేంద్రమైన చెముడులంక జాతీయ రహదారిపై వేంచేసి ఉన్న ధనలక్ష్మి అమ్మవారి జాతర తీర్థ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. గురువారం రాత్రి ఈ అమ్మవారి జాతరను తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్,ఆ గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ అలంకరణలతో తీర్చిదిద్దారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.నిత్యం రద్దీగా ఉండే నాలుగులైన్ల జాతీయ రహదారి పక్కన ఈ ఉత్సవం జరుగుతుండడంతో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై నరేష్ లు తమ సిబ్బందితో దగ్గరుండి బందోబస్తు నిర్వహించారు. అలాగే శుక్రవారం ఉదయం నుంచి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్ని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



# మైనింగ్ రవాణా రోడ్డు మార్పు కోరుతూ 21 నుండి రిలే నిరాహారదీక్ష

**25 నుంచి ఆమరణ నిరాహారదీక్షకు సన్నద్ధం**

**మైనింగు రవాణాకు ప్రత్యేక రోడ్డు వేసుకోవాల్సిందే**

**కడపటి షరతు ప్రకటించిన స్వయం సేవక్ మేకల కృష్ణ**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** బీ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని కోటనందూరు – కత్తిపూడి ప్రజా రవాణా రహదారిపై పరిమితికి మించిన బరువుతో నిర్లక్ష్యంగా, అక్రమంగా నిత్యం ప్రమాద భరితంగా రవాణా చేస్తున్న ప్రైవేటు సంస్థల వందలాది లారీల మాఫియా ఆగడాలను నియంత్రించని ప్రభుత్వ యంత్రాంగాల విధానాల మార్పు కోరుతూ ఈ జూలై 21 నుండి రిలే నిరాహారదీక్ష చేపట్ట నున్నట్టు జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యుడు, శంఖవరం గ్రామ సామాజిక సేవాకర్త, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ ప్రకటించారు. 21 నుండి 24 తేది వరకు ఉదయం 9, సాయంత్రం 4 గంటల మధ్య రిలే నిరాహార దీక్ష చేయడానికి మానసికంగా, శారీరకంగా, చట్టబద్దంగా తాను సన్నద్ధుడను అయ్యాయని తన కడపటి షరతు(అల్టిమేటం)ను ఆయన ప్రకటించారు. ఈ మేరకు శంఖవరంలోని తన స్వగృహంలో శు క్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తన ఉద్యమ పూర్తి వివరాలను వెల్లడించారు. 21వ తేది సోమవారం ఉదయం 9 గంటలకు శంఖవరం సిబ్బంది వీధి రామాలయం వద్ద తన రిలే నిరహార దీక్షను ప్రారంభించి 24 తేది సాయంత్రం 4 గంటల వరకూ తన రిలే నిరాహారదీక్షలను కొనసాగించ నున్నట్లు ఆయన వెల్లడించారు. రాజ్యాంగబద్ద హక్కుగా భావించి తాను ప్రభుత్వాన్ని అడిగిన పరిష్కారాన్ని అప్పటికీ కూడా ప్రభుత్వం చూపకపోతే 25 తేదీ నుంచి ఆమరణ నిరాహారదీక్ష (హంగర్ స్ట్రైక్) చేపడతానని మేకల కృష్ణ ప్రకటించారు. ప్రభుత్వ, ప్రజా రవాణ సౌకర్యార్ధం రోడ్లు, భవనాల శాఖ నిర్మించిన రాదారిపై అధిక బరువులు కల్గిన క్వారీ లారీలు నిత్యం ఆక్రమ రవాణా చేస్తూ ఉన్నాయి. దీని కారణంగా ప్రజలు పూర్తిగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో క్వారీ లారీలను రాజ్యాంగబద్దంగా నిలువ రించాలని కోరుతూ మొదటి దశలో తుని ఆర్ అండ్ బి డిఈఈ, రౌతులపూడి ఏఈ, కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, శంఖవరం, రౌతలపూడి మండలాల తాహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్సైలకు జూన్ 9 న సామాజిక సేవాకర్తగా స్పందించి ఓ సామాజిక బాధ్యతగా ఫిర్యాదు చేశాను. వీరు ఏం చర్యలు తీసుకోలేదు. 16 రోజుల తరువాత రెండో దశలో జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఆర్ అండ్ బి. ఎస్ఈ, పర్యావరణ ఇంజనీర్, డిటిసి, భూగర్భ గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్, డిఇఓ, డిఎం అండ్ హెచ్ఓ, జెడ్పి సిఇఒ, పెద్దాపురం ఆర్డిఓ, డిఎస్పీ, ప్రత్తిపాడు సిఐలకు జూన్ 30 న ఫిర్యాదు చేశారు. ఇప్పుడు కూడా ఏ అధికారులు స్పందించలేదు. దీంతో చివరకు మూడో దశ ప్రయత్నంగా నిరాహార దీక్షకు పూనుకున్నా అని మేకల కృష్ణ వెల్లడించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం మెట్ట ప్రాంతంలో మైనింగ్ అక్రమ రవాణా వల్ల ప్రజలకు సమస్యలు పుంజు లాయిడ్ కంపెనీతో 1998 నుంచి ప్రారంభమై నేటికీ నిరవధికంగా 27 సంవత్సరాలుగా కొనసాగు తున్నాయని ఆయన వివరించారు. అయితే ఇదే మాదిరిగా అప్పట్లో కూడా తాను ఉద్యమించాను అన్నారు. ఐతే ఆ ఉద్యమం వివిధ రాజకీయ రాజకీయ పార్టీల వేదికగా చేపట్టడంతో నా ఉద్యమాన్ని ఆయా పార్టీలు తమ ఆర్థిక స్వప్రయోజనాలకు ఉపయోగించుకుని, ఆపై ఆ ఉద్యమం నుంచి నన్ను తప్పుదోవ పట్టించి వాడుకుని చివరకు తనను వదిలేసాయని గత చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పరిపాలనా కాలంలో కొందరు యువకులు అడపా, దడపా ఉద్యమించి పోలీసు కేసుల చేదు ఫలితాలే చవి చూసారని తెలిపారు. ఉద్యమించగా బంగారయ్య పేటలో 60 మంది, శృంగవరం, మెరకచామవరంలో 40 మంది, శంఖవరంలో 94 మంది యువకులపై అక్రమ పోలీసు కేసులు నమోదు చేసారు. అందుకే తన ఈ ఉద్యమంలో సామాన్య ప్రజలను గాని, రాజకీయ పార్టీలు, నాయకులను గాని కలుపుకుని పోవడం లేదని వివరించారు. ఐతే అక్రమ క్వారీ లారీల మాఫియా వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బహిరంగంగా అంగీకరిస్తూ తనకు నైతిక మద్దతు తెలిపితే చాలన్నారు. ఈ ఉద్యమం నా ఆత్మ ప్రబోధం. స్వయం ఉద్యమం. ఈ ఉద్యమంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా నన్ను నేను త్యాగం చేసుకుంటానే తప్ప వత్తిడులు, ప్రలోభాలు, బెదిరింపులు, లంచాలకు తలొగ్గనని మేకల కృష్ణ ఘంటాపథంగా నొక్కి చెప్పారు. ఇప్పటికే తనపై కుట్రలు జరుగు తున్నాయని, భయపెట్టారని, ప్రలోభ పెట్టారని, ఈ నేపథ్యంలో పోలీసుల ముందస్తు రక్షణ హెచ్చరిక సూచనల మేరకు తన ఇంట్లో రక్షణకు సిసి కెమోరాలను కూడా ఏర్పాటు చేసుకున్నానని ఆయన వెల్లడించారు. తన ఈ ప్రజా ఉద్యమం పక్కాగా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రజా పక్షమేనని, ఈ ఉద్యమాన్ని ఏ ప్రభుత్వ పాలనలోనైనా చేపట్టే తీరుతానని, ఐతే ఇది ప్రభుత్వానికి, పార్టీలకూ, మైనింగ్ తవ్వకాలకు, రావాణాకూ వ్యతిరేఖం కానేకాదని, ఇందులో ఏ స్వీయ స్వార్ధ ప్రయోజనాలు లేవని, అలాగని దీనికి ఏ పార్టీల మద్దతు, ప్రోత్సాహం కూడా లేదని వివరించారు. తన ఉద్యమం ఆపేయాలంటే మైనింగ్ తరలింపునకు ప్రజా రవాణా రోడ్డు కాకుండా ప్రత్యామ్నాయ ప్రత్యేక రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని మేకల కృష్ణ సూచించారు. ఇదే నియోజకవర్గంలో ఇదే మాదిరిగా మైనింగ్ రావాణాకు గతంలో చింతలూరు నుంచి రాచపల్లి జంక్షన్ వరకూ, వంతాడ నుంచి చిన్నింపేట వరకూ ప్రత్యేక ప్రత్యామ్నాయ రహదారులను మైనింగ్ కంపెనీలు ఏర్పాటు చేసుకున్నట్లే రౌతులపూడి, సరుగుడు మండలాల మైనింగ్ గ్రామాల నుంచి కత్తిపూడి వరకూ కూడా తాజాగా ప్రత్యేక ప్రత్యామ్నాయ రహదారులను నిర్మించుకోవాలని మేకల కృష్ణ సూచించారు. ఇదొక్కటే తన ఈ ప్రజా ఉద్యమ సమస్యకు ప్రధాన పరిష్కారం అనీ, అప్పుడే తన ఉద్యమం ఫలించినట్టని సామాజిక స్వయం సేవాకర్త మేకల కృష్ణ ప్రకటించారు.



# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన వనమాడి కొండబాబు....**

**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** ఏడాది కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన అందించడం జరిగిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కొండబాబు శుక్రవారం స్థానిక 13, 23 డివిజన్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమం పథకాలను వివరిస్తూ స్థానిక ప్రజలకు కరపత్రాలను అందజేసి ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ పెంపు, తల్లికి వందనం, డబ్బులు పడ్డాయ అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఇచ్చిన ప్రతి హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసిపి పార్టీ డీఎస్సీ, అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నామని, ఉచిత ఇసుక అందజేశామని , ఇంటిలో ఎంతమంది ఉంటే



అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారని, అదే విధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూడా త్వరలోనే కల్పిస్తామన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి హౌసింగ్ రుణాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఒమ్మి బాలాజీ, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, గాదే శివరామకృష్ణ, చింతలపూడి రవి,



రాళ్లపూడి ప్రకాష్, జహారుల్లా ఖాన్, మేడిశెట్టి బుజ్జి, బలసాడి రంగారావు, గండిబోగుల వీర వెంకట గంగాధర్ రావు, కనితి నాగలక్ష్మి, ఎలమంచిలి శ్రీనివాస్ యాదవ్, నురుకుర్తి సాయి, నిద్రబింగి సత్తిబాబు, అయినవిల్లి పద్మ, పరిమి వీరభద్రరావు, గుదే రాంబాబు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లల ఆటోలు,పాసింజర్ ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు

**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాముల ప్రకారం ట్రాఫిక్-12 పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ లు ఎన్ రమేష్, డి. రామారావు మరియు ట్రాఫిక్ యస్.ఐ లు పరిమితి కి మించి తీసుకుని వెళుతున్న స్కూల్ పిల్లలు ఆటోలు/పాసంజర్ ఆటోల పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నగరం లో 85 ఆటోలను ట్రాఫిక్ 2 పోలీసుస్టేషన్ నందు జిల్లా ఎస్పీ ప్రత్యేక కౌన్సలింగ్ నిర్వహించారు ఈ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమము నకు, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ఆటోలు నడుపు ఆటో డ్రైవర్లు (3o1) పరిమితికి మించి పాసెంజర్లను/ (6o1) మించి స్కూల్ పిల్లలను ఆటో లో ఎక్కించికుని తీసుకు వెళ్ళరాదని ఆటో డ్రైవర్ తప్పని సరిగా తమ ఆటోకు కుడి వైపు భాగమును, ఐరన్ గ్రిల్స్ తో క్లోజ్ చెయ్యాలని స్కూల్ ఆటోలకు బయట భాగములో, కుడి, ఎడమ మరియు వెనుక వైపు ఎటువంటి స్కూల్ బ్యాగ్ లను, క్యారెజ్ బ్యాగ్ లను వెలడేటట్లు తగిలించరాదని ఆటో లకు వెనుక వైపు ఉన్న డోర్ ను ఓపెన్ చేసి స్కూల్ పిల్లలను/పాసెంజర్స్ ను కూర్చో పెట్టరాదని పాసెంజర్స్ ని డ్రైవర్ కి, ఎడమ మరియు కుడి వైపున కూర్చో పెట్టుకొని డ్రైవ్ చేయరాదని ఆటో డ్రైవర్ తప్పని సరిగా ఆటో నడుపు సమయంలో యూనిఫారం ధరించి, వారి యొక్క డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఇతర రికార్డ్స్ ను ఆటోతో పాటు క్యారీ చేయవలెనని ఆటో ను ఎక్కడి పడితే అక్కడ నిలుపరాదని, మితిమీరిన వేగముతో ఆటో లను నడుపరాదని ప్రభుత్వం





జారిచేసిన నెంబర్ ప్లేట్స్ మాత్రమే వాడాలని ఆటో కు ఇరువైపులా సైడ్ మిర్రర్స్ కలిగి ఉండాలని, సూచనలు ఇవ్వడం జరిగినది అనంతరం ఆటో ల యొక్క పర్మిట్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్, మరియు డ్రైవర్ యొక్క లైసెన్సు తనిఖీలు చేయడం జరిగినది సైబర్ నేరలలో భాగముగా... 1) ఆన్లైన్ మోసాలు, 2) ఫేక్ లోన్స్ మోసాలు, 3) ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ 4) డిజిటల్ అరెస్టు 5) 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్-1%ఇ%2 పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు రమేష్,. రామారావు మరియు ట్రాఫిక్ యస్.ఐ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





## జగ్గంపేటలో ప్రజాదర్బార్ ఘనంగా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాం

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని, ప్రతి ఒక్కరి ఫిర్యాదును పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వినతిపత్రాల రూపంలో అందజేశారు.ప్రజాదర్బార్ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాజకీయ ప్రాధాన్యతలకతీతంగా ప్రతి పల్లె ప్రతి వాడలో ఉన్న ప్రజా అవసరాలను గుర్తించి తక్షణంగా పరిష్కరిస్తాం. పారిశుధ్యం, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రజలు బహిరంగంగా తమ అభిప్రాయాలను చెప్పాలి. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు స్థానిక సమస్యలను ఎదుర్కొనడంలో ప్రజాదర్బార్ కీలకపాత్ర పోషిస్తుంది" అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, వృద్ధులు, రైతులు, యువకులు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కో సమస్యను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఆయన సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా మహిళల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. ప్రజలు మరింత సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మారిశెట్టి భద్రం, బీజేపీ ఇన్‌చార్జి దాట్ల కృష్ణ వర్మ, రేఖ బుల్లి రాజు, మండపాక అప్పన్నదొర, బద్ది సురేష్, యల్లపు దొరబాబు, బత్తుల వెంకన్న, షేక్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉద్దేశం

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణమ్మ





**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమేపేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమం ఉద్దేశమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో జగ్గంపేట సొసైటీ మాజీ చైర్మన్ జ్యోతుల మణి మాట్లాడారు.దేశంలోనే తొలిసారిగా విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలను ఒకే వేదికపై ఆత్మీయంగా కలిపే పాఠశాల పండుగకార్యక్రమం పేరెంట్ టీచర్స్ మీటింగ్ రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టిస్తుందన్నారు.మెగా పేటీఎం 1.0 అద్భుత విజయాన్ని సాధించిందని, మెగా పేటీఎం 2.0ను కూటమి ప్రభుత్వం ఆదర్శవంతంగా నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బస్సు చినబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు, దొడ్డిపట్ల బుజ్జి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ప్రపంచ జనాభా దినోత్సవం.....

**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూలై 11వ తేదీ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వ్యాసరచన, పోస్టరు ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు. ఈ సందర్భంగా





ఆదిత్య డిగ్రీ అండ్ పిజి కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి యి వి ఎల్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ డైనమిక్స్,సామాజిక ఆర్థిక స్వరూపాన్ని రూపొందించడంలో జనాభా పెరుగుదల కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. వేగవంతమైన జనాభా పెరుగుదల వనరులను దెబ్బతీస్తుందని అధిక జనాభా పేదరికాన్ని పెంచుతుంది, పర్యావరణ క్షీణతను పెంచుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె కరుణ మాట్లాడుతూ ఇటీవల ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం నేటికి ప్రస్తుత జనాభా 8.23 మిలియన్లు అని మానవ జనాభా పెరుగుదల భూమి వ్యవస్థ పై వివిధ మార్గాల్లో ప్రభావం చూపుతుందని అన్నారు. చైనా, భారతదేశ అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా ఇప్పటికీ చెప్పుకుంటాము.ఈ సందర్భంగా అధిక జనాభా వలన కలిగే నష్టాలు,పరిణామాలు గురించి తెలియపరిచే విధంగా తమ విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మాణికి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ 1987 జూలై 11న ఐదు బిలియన్లకు చేరుకున్న రోజును ఫైవ్ బిలియన్ డే గా గుర్తించారు. ఈ సంఘటన గురించి స్ఫూర్తి పొంది ప్రపంచ బ్యాంకులో సీనియర్ డెమోగ్రాఫర్ అయినా డాక్టర్ కేసి జకేరియా ఈ సందర్భంగా గుర్తించాలని ప్రతిపాదించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి,ఫిజికల్ డైరెక్టర్ ఎన్ సత్యవతి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

**బిజినెస్**

## ముంబైలో టెస్లా తొలి షోరూం




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. మరో నాలుగు రోజుల్లో అంటే జులై 15న టెస్లా భారత్‌లో తొలి షోరూంను అఫీషియల్‌గా లాంఛ్ చేయనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ముంబై జియో వరల్డ్‌లో ఈ షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే టెస్లా సంస్థ వై మోడల్ కార్లను చైనాలోని షాంఘై నగరంలో గల తమ ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చినట్లు సమాచారం. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని సదరు నివేదికలు వెల్లడించాయి. ఈ షోరూం కోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ అద్దెకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం.

## చైనాలోకి 'డెక్కన్' రైస్ ప్రవేశం




డెక్కన్ బ్రాండ్ పేరుతో రైస్ ఎగుమతుల్లో ఉన్న డెక్కన్ గ్రెయింజ్ ఇండియా తాజాగా చైనాలోకి అడుగుపెట్టినట్టు ప్రకటించింది. ఇప్పటికే స్వీడన్, బ్రిటన్, జర్మనీ, ఐర్లాండ్, లండన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఈయూ, టర్కీలో 30 రకాల భారతీయ రైస్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. ఈ స్థాయిలో విదేశీ గడ్డపై విస్తరించిన ఏకైక దక్షిణ భారత బ్రాండ్‌గా స్థానం సంపాదించామని డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్ పోలా తెలిపారు. బియ్యం ఉత్పత్తిలో భారత్ తర్వాత ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిన చైనాలో కంపెనీ ప్రవేశించడవం కీలక మైలురాయిగా అభివర్ణించారు. యూఎస్ మార్కెట్లో నాన్ బాస్మతి రైస్ విభాగంలో డెక్కన్ ఫుడ్స్ నంబర్ వన్ స్థానం కైవసం చేసుకున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల్లోని వేలాది మంది రైతుల నుంచి నాణ్యమైన బియ్యం కొనుగోలు చేసి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు వివరించారు. దశాబ్దంన్నర ప్రయాణంలో కంపెనీ 7 కోట్లకుపైగా బ్యాగ్స్‌ను విదేశాల్లో విక్రయించామన్నారు. 2026 ప్రారంభంలో డెక్కన్ గ్రెయింజ్ భారత్‌లోనూ విక్రయాలను ప్రారంభించనుందని కిరణ్ కుమార్ తెలిపారు.

## ఇకపై ఇంటింటికీ 'గ్రీన్ డెలివరీ'..

# భారత్ మరో ముందడుగు

కాలుష్య రహిత రవాణా దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన రెండు సంస్థలు ప్రముఖ క్లీన్ మొబిలిటీ బ్రాండ్ మోంట్రా ఎలక్ట్రిక్ గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా, ఇకపై మీ ఇంటికి చేరే వస్తువులు, సరుకులు పర్యావరణానికి హాని చేయని ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా వస్తాయి. సున్నా ఉద్గారాలతో కూడిన లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంతో ఈ రెండు సంస్థలు చేతులు కలిపాయి. రాబోయే కాలంలో డెలివరీ సేవలను మరింత పర్యావరణ హితంగా మార్చడమే ఈ భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశ్యం. సున్నా ఉద్గారాలు వెలువరించే, కర్బన రహిత మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా మొదటి మైలు, మధ్య మైలు, చివరి మైలు డెలివరీలలో స్వచ్ఛమైన రవాణా విధానాలు విస్తరిస్తాయి. ఈ భాగస్వామ్యం లో భాగంగా, మోంట్రా ఎలక్ట్రిక్ వచ్చే మూడు నెలల్లో 50 జుఎ×ూూూ= ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వాహనాలను (ఈ-ఎస్‌సీవీ) వినియోగంలోకి తెస్తుంది. దీనిపై ఇరు కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయి. మోంట్రా ఎలక్ట్రిక్ జుఎ×ూూూ=, ఈ విభాగంలోనే అత్యుత్తమ సామర్థ్యాలు కలిగి ఉంది. అత్యాధునిక సాఫ్ట్‌వేర్ ఆధారిత వాహనంగా, టెలీమ్యాటిక్స్ సొల్యూషన్స్‌తో పని చేస్తుంది. ఎక్కువ లోడ్ మోయగల సామర్థ్యం, స్మార్ట్ టెక్ ఫీచర్లు, శక్తి ఆదా చేసే ప్రత్యేకత దీని సొంతం. భారత్‌లో కర్బన రహిత, సున్నా ఉద్గారాల లాజిస్టిక్స్ సాకారం చేయాలన్న గ్రీన్ డ్రైవ్ లక్ష్యానికి ఇది పూర్తిగా సరిపోతుంది. తొలి 50 వాహనాలను దశలవారీగా ప్రవేశపెడతారు. దీని ద్వారా గ్రీన్ డ్రైవ్ టెక్ ఆధారిత ఫ్లీట్ నిర్వహణ వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. ఇది రియల్-



టైమ్ ట్రాకింగ్, స్మార్ట్ రూట్ ప్లానింగ్, ఏఐ-ఆధారిత పనితీరు విశ్లేషణలకు వీలు కల్పిస్తుంది. "గ్రీన్ డ్రైవ్ మొబిలిటీతో చేతులు కలవడం చాలా సంతోషం. ఈ భాగస్వామ్యం భారత లాజిస్టిక్స్ వ్యవస్థలో స్వచ్ఛమైన రవాణా వాడకాన్ని వేగవంతం చేస్తుంది. అత్యాధునిక ఎలక్ట్రిక్ శక్తితో పని చేస్తుంది. ఆకట్టుకునే రేంజ్ అందిస్తుంది. వివిధ విభాగాల వ్యాప్తంగా ఆధునిక రవాణా అవసరాలకు పూర్తిగా సరిపోతుంది. కాలుష్య రహిత భవిష్యత్తు సాధించాలన్న మా ఉమ్మడి లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా గ్రీన్ డ్రైవ్‌తో కలిసి పని చేయడం సంతోషం" అని వీతీ. సజు నాయర్ తెలిపారు. భారత్ పర్యావరణహిత మొబిలిటీకి మారుతున్న క్రమంలో, ఎప్పటికప్పుడు మారిపోయే వ్యాపార సంస్థల అవసరాలకు అనుగుణంగా అధునాతనమైన, పర్యావరణహితమైన, సమర్థవంతమైన మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా కమర్షియల్ ఈవీ వ్యవస్థను పునర్నిర్వచించేందుకు మోంట్రా ఎలక్ట్రిక్, గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ భాగస్వామ్యం దోహదపడుతుంది. ఇది పరిశుభ్రమైన వాతావరణం, సమర్థవంతమైన డెలివరీ సేవలతో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పిస్తుంది.

# ఎల్ఐసీలో మళ్లీవాటాల విక్రయం!

ప్రభుత్వ రంగంలోని దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లోని వాటాలను విక్రయించాలని మోడీ సర్కార్ యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వాటాను విక్రయించడానికి వీలుగా పెట్టుబడుల ఉపసంహరణ శాఖ ప్రణాళికలు రూపొంది స్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. 2022 మే నెలలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లో భాగంగా 3.5 శాతం వాటాను కేంద్రం విక్రయించింది. ఐపీఓలో ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.902-949గా నిర్ణయించి.. వాటాలను విక్రయించడం ద్వారా రూ.21 వేల కోట్లు తన ఖజానాలో వేసుకుంది. కేంద్రానికి ప్రస్తుతం ఎల్ఐసీలో 96.5 శాతం వాటా ఉంది. ఈ దఫా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో భాగంగా తదుపరి వాటా విక్రయానికి మోడీ సర్కార్ గ్రీన్ సిగల్ ఇచ్చిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే.. ప్రస్తుతానికి ఈ చర్చలు ఇంకా ప్రారంభ దశలో ఉన్నాయని




తెలుస్తోన్నప్పటికీ.. పెట్టుబడులు ఉపసంహరణ ప్రక్రియ త్వరలోనే వేగవంతం అయ్యే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వాటా విక్రయ ప్రక్రియను పెట్టుబడుల ఉపసంహరణ విభాగం పూర్తి చేయనుంది. 2027 మార్చి 16 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10 శాతం ఉండాలన్న నిబంధనను చేరుకోవడంలో భాగంగా మరో 6.5 శాతం వాటాను కేంద్రం విక్రయించాల్సి ఉంటుంది. అయితే.. ఎప్పుడు, ఎంతమేర వాటా విక్రయిస్తారనే అనే వివరాలు ఇంకా తెలియరావాల్సి ఉంది. కాగా.. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తర్వాత వాటాల విక్రయం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ.5.85 లక్షల కోట్లుగా ఉంది. గురువారం బీఎస్ఈలో ఎల్ఐసీ షేర్ 2.01 శాతం నష్టపోయి 926.85 వద్ద ముగిసింది. ఈ ఏడాది జూన్‌లో ఎల్ఐసీ వ్యక్తిగత ప్రీమియం ఆదాయం 14.60 శాతం పెరిగి రూ.5,313 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే నెలలో 12.49 లక్షల పాలసీలను జారీ చేయగా.. 2025 జూన్‌లో కొత్తగా 14.65 లక్షల పాలసీలను విక్రయించింది.

**స్పోర్ట్స్**

## ఆసియా కప్ 2025..

# అక్కడి మీటింగ్‌కు మేం హాజరవ్వం

**ఇంటర్నెట్ డెస్క్:** బంగ్లాదేశ్‌తో భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే వాయిదా వేసినట్లు పేర్కొంది. కానీ, బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా ఆసియా కప్ 2025 (%ూాంఖు జబజూ% 2025) నిర్వహణ పైనా అనుమానాలు వస్తున్నాయి. ఈనెల చివరి వారంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఇందుకు వేదిక బంగ్లాదేశ్ రాజధాని ఢాకా. ఇప్పుడు ఇదే ప్రధాన సమస్యగా మారింది. ఇక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్‌కు తాము హాజరుకావడం లేదని ఇప్పటికే భారత్, శ్రీలంక దేశాలు సమాచారం ఇచ్చాయని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, షెడ్యూల్ ప్రకారం ఏసీసీ మీటింగ్ మాత్రం జరుగుతుందని పాక్ క్రికెట్ బోర్డు సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. "ఇంకా రెండు వారాల సమయం ఉంది. అన్ని సభ్య దేశాలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఎవరైనా ఢాకాకు రాకూడదని భావిస్తే.. వారు ఆన్‌లైన్ వేదికగా పాల్గొనే అవకాశం ఉంది. మీటింగ్ మాత్రం తప్పకుండా ఢాకాలోనే




జరుగుతుంది. జులై 20 - 24 మధ్య బంగ్లా - పాక్ జట్ల మధ్య మూడు టీ20ల సిరీస్ జరగనుంది. కాబట్టి, ఏసీసీ మీటింగ్ కూడా ఇక్కడ నిర్వహించనుండటం సముచితం. ఇప్పటివరకు ఒక్క సమావేశం కూడా ఢాకాలో జరగలేదు" అని పాక్ బోర్డు ప్రతినిధి పేర్కొన్నారు.

**భారత్‌వే ఆతిథ్య హక్కులు**

షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాలి. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌వే. అయితే, టోర్నీని వేరే చోటుకు మార్చాలని ఏసీసీని బీసీసీఐ అడిగే అవకాశం ఉందని సమాచారం. భారత్‌లోకి పాకిస్థాన్ జట్టుకు అనుమతి ఇవ్వడం కష్టమే. గత ఛాంపియన్ ట్రోఫీ నుంచి ఒప్పందం అమలవుతోంది. అప్పుడు కూడా పాక్ అతిథ్యంలో టోర్నీ జరిగినప్పటికీ.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్‌లో నిర్వహించిన సంగతి తెలిసిందే. మరోవైపు అసలు టోర్నీని నిర్వహించేందుకు సిద్ధమేనా? అని బీసీసీఐని ఏసీసీ అడిగినట్లూ వార్తలు వస్తున్నాయి. టోర్నీ నుంచి తాము వైదొలగడం లేదని ఇప్పటికే బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. అయితే, పోటీలను భారత్‌లో కాకుండా యూఏఈ వేదికగా నిర్వహించేందుకూ బీసీసీఐ సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం.

## 'మళ్లీ ఛాన్స్ వస్తే 400ం పరుగులు చేయ్'.. ముల్డర్‌తో లారా మాటలివీ!

**ఇంటర్నెట్ డెస్క్:** టెస్టుల్లో అరుదుగా వచ్చే ఛాన్స్‌ను దక్షిణాఫ్రికా ఆటగాడు వ్యాన్ ముల్డర్ వదిలేయడంపై క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. జింబాబ్వేపై 367 పరుగులతో నాటౌట్‌గా ఉన్న అతడు తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాడు. సౌతాఫ్రికా జట్టుకు స్టాండ్ ఇన్ కెప్టెన్‌గా అతడే వ్యవహరిస్తుండటం గమనార్హం. దీంతో 400 పరుగులు చేసే ఛాన్స్‌ను కావాలనే వదిలేసుకున్నాడు. బ్రియాన్ లారాపై గౌరవంతోనే తాను రికార్డును వదిలేసినట్లు ముల్డర్ చెప్పిన సంగతి తెలిసిందే. టెస్టుల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు లారా పేరిటే ఉంది. మరి ఈ విషయం తెలిసిన క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా దీనిపై స్పందించాడు. లారాతో జరిగిన సంభాషణను ముల్డర్ బయటపెట్టాడు. "రికార్డులు ఉండేదే బ్రేక్ చేసేందుకని లారా చెప్పారు. ఆయన ఘనతను మరొకరు అధిగమించాలని కోరుకున్నారు. ఒకవేళ మరోసారి ఛాన్స్ వస్తే మాత్రం నన్ను వదులుకోవద్దని సూచించారు. వీలైతే అంతకంటే ఎక్కువే పరుగులు చేయమన్నారు. జింబాబ్వే మ్యాచ్ తర్వాత లారాతో మాట్లాడా. సొంతంగా కష్టపడి లెగసీని సృష్టించుకున్నానని, రికార్డులను ఎవరో ఒకరు బ్రేక్ చేస్తే తనకెంతో సంతోషంగా ఉంటుందని చెప్పారు. కానీ, ఇప్పటికీ నేను సరైన నిర్ణయమే తీసుకున్నానని భావిస్తున్నా. ఆట గౌరవాన్ని అందరూ కాపాడాలి. భారీ స్కోర్లు దిగ్గజాల పేరిటే ఉంచుదాం" అని ముల్డర్ వెల్లడించాడు. ముల్డర్ నిర్ణయాన్ని విండీస్ స్టార్ క్రిస్ గేల్ తప్పుబట్టాడు. తనకు అవకాశం వస్తే అస్సలు వదులుకోనని.. దిగ్గజ ఆటగాడిగా మారాలంటే ఇలాంటివి సాధించాలని వ్యాఖ్యానించాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ స్పందిస్తూ "సారథిగా అతడు ఈ



నిర్ణయం తీసుకున్నాడేమో మరి. లారా కోసం రికార్డును ఉంచినట్లు చెప్పాడు. మళ్లీ ఇలాంటి ఛాన్స్ అతడికి రావడం కష్టమే" అని తెలిపాడు.

## టెస్టుల్లో జో రూట్ 37వ సెంచరీ.. బుమ్రా బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్



లార్డ్స్: భారత్‌తో జరుగుతున్న మూడవ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ జో రూట్ సెంచరీ చేశాడు. 99 పరుగుల వద్ద రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన రూట్ తొలి బంతికే బౌండరీ కొట్టి సెంచరీ మార్క్ దాటేశాడు. టెస్టుల్లో అతనికి ఇది 37వ సెంచరీ కావడం విశేషం. చాలా ఓపికగా రూట్ ఈ ఇన్నింగ్స్ ఆడాడు. 192 బంతుల్లో అతను శతకాన్ని పూర్తి చేశాడు. టెస్టుల్లో అత్యధిక సంఖ్యలో సెంచరీలు చేసిన బ్యాటర్లలో జో రూట్ అయిదో స్థానంలో నిలిచాడు. సచిన్ టెండూల్కర్ 51, జాక్ కాలిస్ 45, పాంటింగ్ 41, సంగక్కర 38 సెంచరీలు చేశారు. రాహుల్ ద్రావిడ్, స్టీవ్ స్మిత్‌లు 36 సెంచరీలతో ఆరో స్థానంలో ఉన్నారు. జో రూట్ సెంచరీలో 10 బౌండరీలు ఉన్నాయి. లార్డ్స్ మైదానంలో అతను ఇప్పటి వరకు 23 టెస్టులు ఆడాడు. ఆ పిచ్‌పై అతనికి ఇది 8వ సెంచరీ. ఇండియాపై జో రూట్ ఇప్పటి వరకు టెస్టుల్లో 11 సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా ఇండియాపై టెస్టుల్లో 11 సెంచరీలు చేశాడు. లార్డ్స్ టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఆరు వికెట్లు కోల్పోయింది. బెన్ స్టోక్స్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. బుమ్రా బౌలింగ్‌లో వికెట్‌ను సమర్పించుకున్నాడు. అయిదో వికెట్‌కు రూట్, స్టోక్స్ మధ్య 88 రన్స్ భాగస్వామ్యం ఏర్పడింది. సెంచరీ హీరో రూట్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు బుమ్రా. తాజా సమాచారం ప్రకారం ఇంగ్లండ్ 87.1 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 271 రన్స్ చేసింది.

## 'సూపర్‌మ్యాన్' సినిమాకు సెన్సార్ కట్స్





సినిమా సెన్సార్‌పై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ ఏడాది విడుదలైన మోహన్‌లాల్ ఎంపురాన్ సినిమాతో పాటు, ఇటీవల వచ్చిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాలకూ సెన్సార్ పలు కోతలు సూచించిన విషయం తెలిసిందే. దీంతో సెన్సార్ బోర్డు నిర్ణయాలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఇండియాలో తాజాగా విడుదలైన హాలీవుడ్ చిత్రం 'సూపర్‌మ్యాన్' సినిమాలో కూడా 33 సెకన్ల రొమాన్స్ సన్నివేశాన్ని తొలగించడంపై సినీ ప్రియులు, విశ్లేషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇష్టానుసారం కత్తిరించడం వల్ల సినిమా తన సహజత్వాన్ని కోల్పోతుందని, కొన్ని చోట్ల సన్నివేశాలు అర్థం కాకుండా ఉన్నాయని ఇటీవల ప్రీమియర్ చూసిన ప్రేక్షకులు పేర్కొన్నారు. అయితే సెన్సార్ తీసుకుంటున్న ఈ ఏకపక్ష నిర్ణయాలపై నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తంచేశారు. సూపర్‌మ్యాన్ సినిమాలో సెన్సార్ కట్ చేసింది నిజమైతే, ఈ ఘటన తనకు నవ్వు తెప్పిస్తుంది అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక అనవసరమైన విషయం మన దృష్టికి వస్తుందని, ఇది మనకున్న సమస్యల్లో చిన్నదే కావచ్చు కానీ మిగతా పెద్ద సమస్యల గురించి మనం ఏమైనా ఆలోచిస్తున్నామా అంటే లేదు. ఇలానే ప్రతిరోజూ ఏదో ఒక చెత్త విషయం జరుగుతూనే ఉందంటూ శ్రేయా తన ఆవేదన వ్యక్తం చేసింది. శ్రేయా సినిమాల విషయానికి వస్తే, తెలుగులో నాగ చైతన్య 'జోష్' సినిమాతో పాటు 'స్నేహగీతం' సినిమాలో నటించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ శ్రేయాకి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.

## రీఎంట్రీ ఇస్తోన్న వడ్డే నవీన్
### కాకపోతే ఓ ట్విస్ట్!

సినిమా ఇండస్ట్రీలో స్టార్‌డమ్ సంపాదిస్తే సరిపోదు, దాన్ని అలాగే కాపాడుకోగలిగాలి. లేదంటే ఏమాత్రం తేడా వచ్చినా వెండితెరపై కనిపించకుండా పోతారు. టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ విషయంలో ఇదే జరిగింది. ఒకప్పుడు ఎన్నో హిట్ సినిమాలు చేసిన ఇతడు చాలా కాలంగా తెలుగు తెరకు కనిపించకుండా పోయాడు. ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ కుమారుడిగా నవీన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. కోరుకున్న ప్రియుడు చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. రెండో సినిమా పెళ్లితో నవీన్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. మనసిచ్చి చూడు, స్నేహితులు, చెప్పాలని ఉంది, చాలా బాగుంది, మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది వంటి పలు సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. చివరగా 2016లో ఎటాక్ చిత్రంలో కనిపించాడు. ఆ తర్వాత వెండితెరపై కనిపించనేలేదు. 9 ఏళ్ల తర్వాత ఇతడు విలన్‌గా రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆ మధ్య ప్రచారం జరిగింది. కానీ ఇంతవరకు దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. యాక్టింగ్ సంగతి పక్కనపెడితే నవీన్ నిర్మాతగా మారనున్నాడు. వడ్డే క్రియేషన్స్ పేరిట నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు తెలుస్తోంది. నటుడిగా కమ్‌బ్యాక్ ఇస్తాడనుకుంటే ఇలా నిర్మాత అవతారం ఎత్తి ట్విస్ట్ ఇచ్చాడంటున్నారు అభిమానులు. ఏదేమైనా సినిమా ఇండస్ట్రీలో నవీన్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నారు.



## పెళ్లి అంటేనే భయమేస్తోంది



ఇంటర్నెట్ డెస్క్: తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకుంటుంటారు నటి శ్రుతి హాసన్ మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. శ్రుతి పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే..

**అది జీవితకాలపు బాధ్యత..**

"నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యత"

**తొలి విజయాన్ని ఇచ్చిన టాలీవుడ్..**

"పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలేనన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది"

**ఒకరితో ఒకరిని పోల్చలేం..**

"మా నాన్న రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం" అని శ్రుతి వివరించారు.

## ఓటీటీలోకి 'కలియుగం-2064'



ఇంటర్నెట్ డెస్క్: శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కలియుగం-2064' ప్రమోద్ సుందర్ దర్శకత్వంలో రూపొందింది. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం మే 9న విడుదలైంది. ఇప్పుడీ మూవీ సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. గతేడాది సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇదేతరహాలో 'కలియుగం-2064'ను రూపొందించారు. గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. 2064 సంవత్సరంలో ఈ మానవాళికి ఏమవుతుంది.. ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే విషయాల్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కించారు.

## బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్



హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు.టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది. ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com